

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## పిసిడబ్ల్యుఎజిఎం రన్‌ఫర్ జీసస్ ర్యాలీ

**ఘట్‌కేసర్,ఏప్రిల్20,ప్రభాతవార్త:**

ఘట్‌కేసర్‌లో పాస్టర్స్ ఫెలోషిప్‌పి సిడబ్ల్యుఎజిఎంఆధ్వర్యంలో ర్యాలీ నిర్వ హించారు. ఉదయం ఘట్‌కేసర్ గాస్పెల్ లోకల్ చర్చ్ వద్ద బిషప్ విల్సన్ సంగం జెండా ఊపి రన్‌ఫర్ జీసజ్ ర్యాలీని ప్రారంభించారు. ఘట్‌కేసర్ మున్సిపల్‌లోనివివిధకాలనీల మీదుగా ఎమెరాల్డ్ హైట్స్ క్రీస్తుజ్ఞానమందిరం వరకు రన్‌ఫర్ జీసస్ అనే నినా దాలతో హోరెత్తించారు.ఏసుక్రీస్తు మరణపున రుత్థానాలపై, గుడ్‌ఫ్రైఈస్టర్ పర్వదినాల ప్రాముఖ్య తను పాస్టర్లు వివరించారు. మాజీ కౌన్సిలర్ బండారి అంజనేయులుగౌడ్, క్రైస్తవ నాయకులు బొట్టు కృపానిధి,కాపుకుమార్, సురేందర్‌పాల్, ప్రభాకర్,డేవిడ్‌సన్, జాషువా, జీవన్, నక్షత్రమ్మ, విక్టర్ ఇమ్మానుయేల్, యూత్‌విభాగం నాయకులు డేవిడ్ లివింగ్‌స్టన్, అభిషేక్ పాల్గొన్నారు. ఈసందర్భంగా పోలీసులు ర్యాలీకి బందోబస్తు ఏర్పాటు చేశారు.

## హిందువులపై దాడికి విహెచ్‌పి నిరసన ప్రదర్శన

**ఘట్‌కేసర్,ఏప్రిల్ 20, ప్రభాతవార్త:** పశ్చిమ బెంగాల్‌లో హిందువులపై జరిగిన దాడి గర్హనీయమని విహెచ్‌పి ఉప్పల్ జిల్లా ఉపాధ్యక్షులు పసులాది చంద్రశేఖర్ ముదిరాజ్ అన్నారు. ఘట్‌కేసర్‌లో పశ్చిమబెంగాల్‌లో తీందువులపై దాడి మరణకాండను ఖండిస్తూ విశ్వహిందూ పరిషత్ ఉప్పల్ జిల్లా అధ్యక్షులు రమేశ్‌నాయుడు పిలుపుమేరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు. విశ్వహిందూ పరిషత్, భజరంగ్‌దళ్ కార్యకర్తలు, జెపి నాయకులు పాల్గొని ర్యాలీ జరిపారు. రహదారిపై కాషాయం జెండాలను ప్రదర్శిస్తూ దాడులకు వ్యతిరేకంగా నినాదాలు చేసూ_ నిరసన ప్రదర్శన నిర్వహించారు. హిందువులపై దాడి చేస్తే హిందూబంధువులు సహించబోరని చంద్రశేఖర్ ముదిరాజ్ హెచ్చరించారు. మున్సిపల్ బిజెపిఅధ్యక్షులుకొమ్మిడిమహిపాల్‌రెడ్డి,నాయకులు వీరేశం, సగ్గు మోహన్‌రావు, మెడబోయినబాల్‌రాజ్,పెద్దబోయినఅరవింద్,తలుపునూరిగణేశ్‌గౌడ్, శ్రీనివాస్‌చారీ, లంబ శ్రీనివాస్, ఉట్కూరి రోహిత్‌గౌడ్, తిరుమలేష్, రాకేశ్‌యాదవ్, రిషి వరణ్, మూడ నాయకులు ఎండి.సిరాజుద్దిన్, కె.నర్సింగ్‌రావు, టీచర్లు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



కొల్తూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగిన దృశ్యం

**శామీర్‌పేట, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:**కొల్తూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2009-2010 పదవతరగతి విద్యను అభ్యసించిన నాటి (పూర్వ) విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగ జరిగింది. ఆదివారం మూడుచింతలపల్లి మండలంలోని కొల్తూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఆ పాఠశాలలో 2009-2010విద్యా సంవత్సరంలో పదవతరగతి చదివిన పూర్వ విద్యార్థులు అంతా ఒకే వేదిక మీద కలుసుకుని ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న నాటి ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులకు పూల వర్షంతో ఘనంగ పూర్వ విద్యార్థులు స్వాగతం పలికారు. కొల్తూర్ జడ్పీహెచ్‌ఎస్ స్కూల్‌లో నాటి ప్రధానోపాధ్యాయురాలును, ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించి మెమొంటోలను అందజేశారు. ఈ సందర్భంగ నాటి కొల్తూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు,రిటైర్డ్ ఎంఇఓ జె.వసంతకుమారి మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనంను జరుపుకోవటం ఆనందదాయకమని అందరిలో ఎంతో సంతోషాన్ని కల్గిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుత సమాజంలో ఉరుకులు, పరుగుల జీవితంలో ఆత్మీయ సమ్మేళనాలు పూర్వ విద్యార్థులు నిర్వహించుకోవటం సంతోషించదగ్గ విషయమన్నారు. నాటి పూర్వ విద్యార్థులు, నాటి హెచ్‌ఎం. ఉపాధ్యాయులు అందరు ఒకే వేదికపై కలుసుకునేలా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరపటం ప్రాధాన్యతను సంతరించుకుందన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎంఇఓ,నాటి హెచ్‌ఎం జె.వసంతకుమారి, ఉపాధ్యాయులు తిరుమలేశ్, గోపాల్‌చారి, మహావీర్‌సింగ్, వెంకటనర్సయ్య, ఆనంద్‌జోషి, విజయలక్ష్మి, రమాదేవి, హారతి, పెళ్లోజు శివచారీ, ప్రశాంత్, కృష్ణమాచారీ, దీపం వ్యాస్, హర్ష, కంది ప్రవీణ్‌కుమార్, సోలంకి, బాలాజీ ు పాల్గొన్నారు.

## ఉచితంగా కంప్యూటర్, ప్రింటర్ విరాళంగ అందజేత



కంప్యూటర్‌ను,ప్రింటర్‌ను ఉచితంగా అందజేసిన మధుకృష్ణ,హెచ్‌ఎం,ఉపాధ్యాయులు, విద్యార్థుల దృశ్యం

**శామీర్‌పేట, ఏప్రిల్ 20, ప్రభాతవార్త**

కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉండాలని, విద్యార్థులకు అన్ని సౌకర్యాలు అవసరం అన్న లక్ష్యంతో ఆ గ్రామ యువ నాయకులు క్యాతం మధుకృష్ణ ప్రాథమిక పాఠశాలకు ఉచితంగా కంప్యూటర్‌ను, ప్రింటర్‌ను అందజేశారు. ఆదివారం సెలవు రోజు అయినప్పటికీ హెచ్‌ఎం పాఠశాలకు విచ్చేసి దాత ఉచితంగ అందించిన కంప్యూటర్‌ను, ప్రింటర్‌ను స్వీకరించారు. మూడుచింతలపల్లి మండలంలోని లక్ష్మాపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు విద్యార్థుల కోసం ఆయన ఉచితంగ కంప్యూటర్‌ను, ప్రింటర్‌ను అందజేసినట్లు హెచ్‌ఎం తెలిపారు. సెలవు రోజుగా ఉన్నా హెచ్‌ఎం, టీచర్లు, విద్యార్థులను కూడ పాఠశాలకు ఆదివారం రప్పించటం జరిగింది. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అన్ని సౌకర్యాలు కల్గి ఉండాలని కోరుకుంటూ విద్యార్థుల కోసం ఉచితంగ కంప్యూటర్‌ను, ప్రింటర్‌ను అందించినట్లు దాత తెలిపారు. ఈ కార్యక్రమంలో దాత గ్రామ యువ నాయకులు క్యాతం మధుకృష్ణ, హెచ్‌ఎం, టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## హిందూ సంఘాల నిరసన ర్యాలీ




మేడ్చల్‌లో క్యాండల్ ర్యాలీ నిర్వహించిన నేతలు

**మేడ్చల్, ఏప్రిల్ 20. ప్రభాతవార్త :** పశ్చిమ బెంగాల్‌లో హిందువులపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ మేడ్చల్‌లో హిందూ సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగాహిందూ ఉత్సవ సమితి, హరేకృష్ణ సమాజ్, గణేష్ ఉత్సవ సమితి, హనుమాన్ శోభయాత్ర కమిటీలతో పాటు బిజెపి నాయకులు పట్టణంలోని వివేకానంద విగ్రహం నుండి ఇందిరాగాంధీ విగ్రహం వద్ద నుండి అంబేద్కర్ విగ్రహం క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ బిజెపి అధ్యక్షురాలు శైలజా హరినాథ్, నాయకులు సుధాకర్‌రెడ్డి, కిషన్ రావు, ప్రభాకర్‌రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, రఘురాం, వెంకటేష్, నర్సింగ్‌రావు, రాంచంద్రారెడ్డి, హేమలతారెడ్డి, పుష్పారెడ్డి, దాత్రిక లక్ష్మణ్, లక్ష్మణ్ యాదవ్, సత్యనారాయణ, శ్రీనివాస్, పురుషోత్తం, భాస్కర్, శ్రీను, పవన్, ప్రశాంత్, సురేష్, మహేష్ పాల్గొన్నారు.

## నేడు మేడ్చల్‌కు మంత్రి పొంగులేటి రాక

**మేడ్చల్, ఏప్రిల్ 20. ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి చట్టంపై నేడు మేడ్చల్‌లో నిర్వహించే అవగాహన కార్యక్రమానికి రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి విచ్చేయనున్నారు. నేడు సాయంత్రం 4 గంటలకు అత్వెల్లిలోని జీఎన్‌ఆర్ కన్వెన్షల్ నిర్వహించే ఈ కార్యక్రమానికి మండలంలోని రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలని మేడ్చల్ డీటీ సునీల్‌కుమార్ కోరారు.

## బిటెక్ విద్యార్థి అదృశ్యం

**ఘట్‌కేసర్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:** హస్టల్‌లో ఉంటూ బిటెక్ చదువుతున్న ఓవిద్యార్థి అదృశ్యమైన సంఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పెరుమాళ్ల కిషన్ కుమారుడు తులసీకుమార్ (19) ఘట్‌కేసర్‌లోని ఓప్రైవేటు హస్టల్‌లో ఉంటూ అవుషాపూర్‌లోని విబిఐటీ కళాశాలలో బిటెక్ చదువుతున్నాడు. ఈనెల 19న సాయంత్రం 7:30 గంటలకు ఫోన్ సి ్వచ్ ఆఫ్ చేసి హస్టల్ నుంచి వెళ్లిపోయాడు. తులసీకుమార్ అదృశ్యం కావడానికి కారణాలు తెలియరాలేదు. ఈమేరకు తండ్రి కిషన్ ఇచ్చిన ఫిర్యాదుతో విద్యార్థి మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ బి.ప్రభాకర్‌రెడ్డి తెలిపారు.



తులసీకుమార్

# దేశాభివృద్ధిలో యువత పాత్ర ఎంతోముఖ్యం

### కేజిరెడ్డి ఇంజనీరింగ్ కళశాలలో వార్షికోత్సవాలు, సుదీర్ఘ అనుభవాలు పంచుకున్న చేవెళ్ళ ఎంపీ కోండా విశ్వేశ్వర్ రెడ్డి

**మొయినాబాద్ఎప్రిల్20,ప్రభాతవార్త:**

మొయినాబాద్ మున్సిపాలీటిలోని చిల్కూర్ రెవెన్యూలోఉన్నకె.జి రెడ్డి కళశాలలో వార్షి కోత్సవాలు హట్టహసంగ జరిగాయి. ఈ కార్యాక్రమానికి ముఖ్య అతిధిగా చేవెళ్ళ ఎంపీ కోండా విశ్వేశ్వర్ రెడ్డి హజరయ్యారు, విద్యార్డుల సాంస్కృతిక కార్యక్రమాలు,నిర్వహించి, నృత్యాలు గానం, వివిధ కళలను ప్రదర్శించారు, ఈ కార్యాక్రమానికి విద్యార్డులను ఉద్దేశించి చేవెళ్ళ ఎంపీ కోండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ దేశాభివృద్ధిలోయువతపాత్ర ఎంతో ప్రామఖ్యమైందని, అన్నారు.

ఆయన తన సుదీర్ఘ అనుభవాలు విద్యార్డులతో పంచుకున్నారు, విద్యార్డులు పెద్ద పెద్ద కళలను కనాలని, కళలతో పాటు వాటిని నెరవేర్చుకోనే దిశగా అడుగులు వేయాలని, అన్నారు, ఏది సాధించినా, మీరు ఎంచుకున్న లక్ష్యం సమాజ శ్రేయస్ కోరకు ప్రతి ఒక్కరు ఆ దిశగా అడుగులు వేయాలన్నారు, ఉన్నత చదువుతో పాటు, సామాజిక బాధ్యతకూడ వహించాలని, గురువులను, కన్నవారిని ఎప్పుడు మర్చిపోవద్దని, వారిని గౌరవించే విధంగా మన నడవడిక, మన లక్ష్యం ఉండాలని గుర్తుచేశారు. అనంతరం విద్యార్డులకు జ్ఞాపకులకు బహుమతులు, మరియు గుర్తింపులు అంద జేశారు. అన్ని విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్డులకు అవార్డులు అందించబడినాయి, అధ్యాపకులకు ఉత్తమ పరిశోధకుడు, ఉత్తమ మార్గదర్శకుడు, ఉత్తమ ఆవిష్కరణ కర్త ఉత్తమ బోధన శిక్షకుడు విభాగాల్లో అవార్డులు అందించారు. ఈకార్యక్రమంలో కళశాల ప్రధానాచార్యులు, డా. సాయి సత్యనారాయణ రెడ్డి, కళశాల వార్షిక నివేధికను చదివి వినిపించారు, గత సంవత్సరం సాధించిన విద్యా, పరిశోధన అవగాహన కార్యాక్రమంలో విజయాలను వివరించారు, పరిశ్రమల్లో



భాగస్వామ్యం, ప్లేసమెంట్లు, విద్యర్డుల ఇన్నోవేషన్లు అధ్యాపకుల పరిశోధనల్లో సాధించిన విజయాలను ప్రత్యేకంగా ప్రస్తావించారు. కళశాల డైరెక్టర్ రోహిత్ కందకట్ల విద్యార్డులను ఉద్దేశించి ఉత్తమ అవిష్కరణలు చేయాలన్న స్పూర్తితో ప్రభుత్వం ప్రవేశపెట్టిన వీక్షిత్ భాతర్ ఆత్మ నిర్బర బారత్‌లో ప్రతి విద్యార్ధి బాస్వామ్యం అవ్వాలని, అంకుర పరిశ్రమల స్దాపనలో విద్యార్డులు తమ వంతు కృషిచేయాలన్నారు, మానవీయ విలువలను నాయకత్వ లక్షణాలు కూడ విద్యార్డుల్లో పెంపోందించే దిశగా కళశాల చర్యలు తీసుకుంటుందని ఆయన వివరించారు, ఈ కార్యక్రమంలో కళశాల అధ్యాపకులు, విద్యార్డులు తధితరులు పాల్గోన్నారు.

# శామీర్‌పేట రాజీవ్‌రహదారిన జరిగిన రోడ్డు ప్రమాదం



రాజీవ్‌రహదారిన జరిగిన రోడ్డు ప్రమాదంలో లారీ డ్రైవర్ అతివేగంతో చెట్టును ఢీకొని లారీ పొదల్లోకి చేరిన దృశ్యం

### డ్రైవర్ మృతి,అతివేగంగా వెళ్తూ చెట్టుకు లారీ ఢీకొని పొదల్లోకి వెళ్లిన వైనం

**శామీర్‌పేట, ఏప్రిల్ 20, ప్రభాతవార్త :**

శామీర్‌పేట రాజీవ్‌రహదారిన జరిగిన రోడ్డు ప్రమాదంలో లారీ డ్రైవర్ మృతిచెందారు. ఆదివారం తెల్లవారు జామున 3గంటల సమయంలో ఈ రోడ్డు ప్రమాదం జరిగినట్లు పోలీసులు తెలిపారు. శామీర్‌పేట పోలీసుల కథనం ప్రకారం కాళేశ్వరం వైపున నుంచి హైదరాబాద్‌కు లారీ నెంబరు టిఎస్05యుసి7349 గలది అతివేగంతో డ్రైవర్ నిర్లక్ష్యంతో వెళ్తూ శామీర్‌పేట రాజీవ్‌రహదారిన ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ ఎదురుగా లారీ అదుపు తప్పి రోడ్డు పక్కన చెట్టును ఢీకొని పొదల్లోకి వెళ్లటంతో లారీ డ్రైవర్ ఆశాల బెతయ్య (44)కు బలమైన రక్తపు గాయాలు కావటంతో ఆ డ్రైవర్ మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు.

తలకు, చేతులకు తీవ్రగాయాలు కావటంతో డ్రైవర్ బెతయ్య అక్కడే మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. మెదక్ జిల్లాకు చెందిన సంగారెడ్డి జిల్లా ఆర్‌సి.పురంలో మృతుడు డ్రైవర్ బెతయ్య నివాసం ఉంటున్నట్లు, అయితే లారీ కాళేశ్వరం వెళ్లి తిరిగి హైదరాబాద్‌కు వస్తున్న క్రమంలో శామీర్‌పేట రాజీవ్‌రహదారిన రోడ్డు ప్రమాదం జరిగినట్లు, అయితే డ్రైవర్ అజాగ్రత్తగా అతివేగంగా లారీని నడుపుతూ ఉండటంతోనే రోడ్డు కిందకు లారీ దూసుకవెళ్లి చెట్టుకు ఢీకొన్నట్లు దీంతోనే డ్రైవర్ మృతిచెందినట్లు భావిస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. ఈ రోడ్డు ప్రమాద సంఘటన విషయంపై శామీర్‌పేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఇందిరమ్మ కమిటీ సమావేశం వివాదంతో వాయిదా

### కమీషనర్‌పై కాంగ్రెస్ నేతల ఆగ్రహం -సమాచారం లేదని సభ్యుల నిరసన

**ఘట్‌కేసర్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:**

ఇందిరమ్మ కమిటీ సభ్యులకు సమాచారం ఇవ్వకుండా సమావేశం నిర్వహించడంపై కాంగ్రెస్‌పార్టీ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఘట్‌కేసర్ మున్సిపల్ ఎన్‌ఎఫ్‌సీనగర్‌లోని కమ్యూనిటీహాలులో మున్సిపల్ కమీషనర్ బి.చంద్రశేఖర్ ఇందిరమ్మ కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. మున్సిపల్‌లోని 18 వార్డులకు సంబంధించిన ఇందిరమ్మ కమిటీసమావేశం నిర్వహించేందుకు కమీషనర్ చంద్రశేఖర్, ఆర్ఓ కవితలు చర్చిస్తుండగా పలువురు ఇందిరమ్మ కమిటీ సభ్యులు లేచి తమకు సమాచారం ఇవ్వకుండా సమావేశం ఎందుకు నిర్వహిస్తున్నారని నిరసన వ్యక్తం చేశారు.

వార్డు అధికారులు ఆయా వార్డుల్లో ఎంపిక చేసిన ఇందిరమ్మ కమిటీ సభ్యులకు సమాచారం ఇవ్వకుండా మున్సిపల్ మాజీ కౌన్సిలర్లుకు తెలియజేసి తమను విస్మరించారని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యాలుయాదవ్ చేరుకొని కమీషనర్ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఇందిరమ్మ కమిటీ సభ్యులకు ముందస్తు సమాచారం ఇవ్వకుండా మాజీ కౌన్సిలర్లకు తెలియజేశారని తీ వ్ర వాగ్వివాదం జరుగడంతో గంధరగోళం ఏర్పడింది. మాజీ కౌన్సిలర్ కడుపొల్ల మల్లేశ్, కాంగ్రెస్ అధ్యక్షులుముత్యాలుయాదవ్,ఇందిరమ్మసభ్యులు విబి.



కమిషనర్ చంద్రశేఖర్‌ను నిలదీస్తున్న ముత్యాలుయాదవ్, వెంకట నారాయణ తదితరులు

వెంకటనారాయణ, బొక్కసత్తిరెడ్డి తదితరులు కమీషనర్ చంద్రశేఖర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు.

కమీషనర్ బీఆర్ఎస్ నాయకులకు అనుకూలంగా వ్యవహరించి ఇందిరమ్మ కమిటీలకు అప్రతిష్ట పాలు చేసేందుకు చూస్తున్నారని ధ్వజమెత్తారు. దీంతోసమావేశాన్నిరద్దుచేసి మరో సారి నిర్వహిస్తామని కమీషనర్ తెలియజేసి వెళ్లి పోయారు. కమీషనర్ తీరుపై ప్రభుత్వానికి ఫిర్యాదు చేస్తామని ముత్యాలుయాదవ్ పేర్కొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి

### కట్టమైసమ్మ బ్రిడ్జి వద్ద రోడ్డు దాటుతుండగా ఆర్టీసి బస్సు ఢీకొన్న వైనం..

**శామీర్‌పేట, ఏప్రిల్ 20, ప్రభాతవార్త**

శామీర్‌పేట పెద్ద చెరువు కట్టమైసమ్మ బ్రిడ్జి వద్ద ఓ గుర్తు తెలియని వ్యక్తి రోడ్డు దాటుతుండగ అతివేగంగా వస్తున్న ఆర్టీసి బస్సు ఢీకొనటంతో ఆ వ్యక్తి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఆదివారం సాయంత్రం శామీర్‌పేట పెద్దచెరువు కట్టమైసమ్మ బ్రిడ్జి వద్ద రాజీవ్‌రహదారిన ఓ గుర్తు తెలియని వ్యక్తి (25నుంచి30ఏళ్ల మధ్య వయస్సు)రోడ్డుదాటుతుండగ హైదరాబాద్ నుంచి మెట్‌పల్లి వెళ్తున్న ఆర్టీసి బస్సు అతివేగంగా వస్తూ ఆ వ్యక్తిని ఢీకొనటంతో కాలుకు, తలకు తీవ్రగాయాలు కాగా వెంటనే ఆర్‌విఎం హాస్పిటల్‌కు తరలించగా అతన్ని డ్యూటీ డాక్టర్లు పరీక్షించి అతను అప్పటికే మృతిచెందినట్లు నిర్ధారించినట్లు పోలీసులు తెలిపారు.

ఈ గుర్తు తెలియని వ్యక్తి రోడ్డు ప్రమాదంలో మృతిచెందటంతో ఆనవాలు ఐదు అడుగుల 5ఇంచులు ఎత్తు, వయస్సు సుమారు 25నుంచి 30సంవత్సరాల మధ్యలో ఉంటారని, మృతుడు బ్లూకలర్ షర్ట్, ప్యాంటు నలుపు ధరించి ఉన్నట్లు తెలిపారు. శామీర్‌పేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## కార్మిక సంఘాల సమ్మెను జయప్రదం చేయాలి

**సిఐటియూ జిల్లాఉపాధ్యక్షులు బుస్స చంద్రయ్య**

కొడంగల్,ఏప్రిల్ 20ప్రభాతవార్త

కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తు గతంలో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను మోదీ ప్రభుత్వం రద్దు చేసిందని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బుస్స చంద్రయ్య అన్నారు .ఆదివారం సీఐటీయూ కొడంగల్ డివిజన్ అద్వర్యంలో కార్మికుల సమావేశం నిర్వహించారు.బిజేపీ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్‌కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తు మే 20న జరిగే దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కార్మికులకు ఆయన పిలుపునిచ్చారు.కార్మికుల కనీస వేతనాలపై స్కీం వర్కర్స్ సమస్యలపై అసంఘటిత రంగ కార్మికులసమస్యలపై పట్టించుకోని మోదీ ప్రభుత్వం కార్పోరేట్‌లకు మాత్రం నేటికి రూ.16లక్షల35వేల కోట్లు మాఫీ చేసిందని విమర్శించారు.కార్మిక హక్కుల కోసం జరిగే ఈ సమ్మెలో కార్మికులు పెద్ద ఎత్తున



మాట్లాడుతున్నసిఐటియూ జిల్లా ఉపాధ్యక్షులు బుస్స చంద్రయ్య

పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం సీఐటీయూ కొడంగల్ మున్సిపల్ నూతన కమిటీ ఏర్పాటు చేశారు.అద్యక్షులుగా పకీరప్ప,ఉపాధ్యక్షులుగా మొగులప్ప, కార్యదర్శిగా రమేష్,సహాయ కార్యదర్శిగా మహేష్,సుగుణమ్మ,ఉపాధ్యక్షులుగా వెంకటలక్ష్మి,కోషాధికారిగా విజయ్‌కుమార్,కమిటీ సభ్యులు,కారి ్మకులు వెంకటప్ప, కిష్టప్ప, మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాలపై జాగ్రత్తగా ఉండాలి

**-చేవెళ్ల ఫైర్ అధికారి రవీందర్‌రెడ్డి**



**చేవెళ్ల, ఏప్రిల్ 20, ప్రభాతవార్త** :అగ్ని ప్రమాదాలపై ప్రజలు జాగ్రత్తగా ఉండాలని చేవెళ్ల ఫైర్ అదికారి రవీందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం చేవెళ్ల ఫైర్ స్టేషన్‌లో అగ్ని మాపక వారోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చేవెళ్ల ఫైర్ అధికారి రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రమాదాలపై ప్రజలనువారం రోజుల పాటు చైతన్యవంతం చేశామన్నారు.అగ్ని ప్రమాదాల నివాణకు ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమన్నారు.అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండి అస్తి ప్రాణ నష్టం జరుగకుండా చూడాలన్నారు.అగ్ని ప్రమాదం ప్రాథమిక దశలో ఉన్నప్పుడు సమయ స్పూర్తితో వ్యవహరించి వెంటనే అగ్ని మాపక శాఖకు సమాచారం అందించాలన్నారు.

విది నిర్వహణలో తమ ప్రాణాలను ఫనంగా పెట్టిన సిబ్బందిని గుర్తు చేసుకుంటూ ఎప్రిల్ 14-20వ తేది వరకు అగ్ని మాపక వారోత్సవాలను నిర్వహించామన్నారు. అగ్ని ప్రమాదాల నివారణ కోసం ప్రజలు చైతన్య వంతం కావాలన్నారు. బస్ స్టాండ్, రైల్వేస్టేషన్, ఆసుపత్రి,ఇండస్ట్రీస్, జనసంచారం గల ప్రాంతాల్లో అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రజలకు వివరించామన్నారు.ఫైర్ అధికారుల జీవితాలు ఎంతో దన్యమైనవని, ప్రజల ప్రాణాలను కాపాడేందుకు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విదులు నిర్వహిస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో లీడింగ్ ఫైర్‌మ్యాన్ ప్రశాంత్‌కుమూర్,డైవర్ ఆపరేటర్ సాయి, ఫైర్ మ్యాన్ ఎండి యూసుప్,ఫైర్ మ్యాన్ సురేందర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



వాటర్ ట్యాంక్ చుట్టూ మురుగునీరు చేరిన దృశ్యం

## మురుగు నీరు తొలగించరూ...

**చిన్నశంకరంపేట, ఏప్రిల్ 20,ప్రభాతవార్త:** పట్టణంలోని బీసీకాలనిలోని వాటర్ ట్యాంక్ వద్ద మురుగు నీరు చేరింది. కాలనీలో మంచినీటి ట్యాంకు వద్ద మురుగు నీరు చేరి చిన్నపాటి కుంటలా తయారైంది. మురుగునీటితో దుర్వాసన వస్తుందని కాలనిలో ఉండలేకపోతున్నామని కాలనీ వాసులు అంటున్నారు. ట్యాంకువద్ద మురుగు నీటితో దోమలు వ్యాప్తి చేందుతున్నాయని, రోగాల బారిన పడే అవకాశం ఉందని మురుగునీరు త్రాగునీటిలో కలిసే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

## మామిడిపల్లిలో జై సంవిదాన్ ర్యాలీ




మామిడిపల్లిలో జై సంవిదాన్ ర్యాలీ నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

**కంది, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మామిడిపల్లిలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ జై బాబు, జై భీమ్, జై సంవిదాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు సోల్కంపల్లి ప్రభు ఆధ్వర్యంలో గ్రామంలో ర్యాలీ నిర్వహిస్తూ ఇంటింటికి వెళ్లి రాజ్యాంగ విలువలను వివరించారు. భారత రాజ్యాంగ నిర్మాణ డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌పై కేంద్ర మంత్రి అనుచిత వాఖ్యలు చేయడం సరికాదాన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డి రాములు, ఈ మల్లయ్య, ఈశ్వరయ్య, రాజు కాసాల నర్సింలు, మల్లయ్య, కుమ్మరి వెంకటయ్య, ఎండి జాకీర్, ఎండి నసీరుద్దీన్, అల్లూరి ప్రేమ్‌కుమార్, ధనంజయ్, ఎండి గౌస్, పాషా, వడ్ల జగన్‌తో పాటు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తడ్కల్‌లో జొన్నల కొనుగోలు కేంద్రం ప్రారంభం



జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపి, ఎమ్మెల్యేలు

**కంగ్టి, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:** మండల పరిధిలోని తడ్కల్‌లో ఆదివారం జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్, ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు జొన్నలను మధ్యదళారులకు అమ్ముకుని ఆగం కావొద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రానికి తరలించి ఆర్థికంగా లబ్దిపొందాలని సూచించారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ డి మారుతిరెడ్డి, మండల వ్యవసాయ అధికారి హరీష్‌నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లారెడ్డి, మాజీ ఎంపిపి అధ్యక్షులు దామ నాగన్న, మల్లరెడ్డి,కుపేందర్‌రెడ్డి,ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాలు ప్రారంభం

**గజ్వేల్ టౌన్, ఏప్రిల్ 20 (ప్రభాతవార్త):** పట్టణంలోని శ్రీసీతారామ ఉమామహేశ్వరాలయంలో ఈనెల 20వ తేదీ నుండి 25వ తేదీవరకు నిర్వహించే బ్రహ్మోత్సవ భక్తోత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మొదటిరోజు ఆదివారం స్వస్తి వాచనం నిర్వహించగా 21వ తేదీ సోమవారం ఉదయం 9గంటలకు వాసుదేవ పుణ్యాహవాచనము, అంకురార్పణ, యాగశాల ప్రవేశం, ధ్వజారోహణము, సాయంత్రం భేరిపూజ దేవతాహ్వానం, రాత్రి 7 గంటలకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. 22వ తేదీ మంగళవారం ఉదయం 8 గంటలకు నిత్యపూజలు, సాయంత్రం 6 గంటలకు స్వామివారల ఎదుర్కోళ్లు, రాత్రి 7 గంటలకు సాంస్కృతిక కార్యక్రమాలు, 8 గంటలకు శ్రీ సీతారామ ఉమామహేశ్వరుల కళ్యాణం, 23వ తేదీ బుధవారం ఉదయం 8 గంటలకు నిత్య పూజలు, సాయంత్రం 6 గంటలకు పొన్నసేవ, నందివాహన సేవ, రాత్రి 1 గంటలకు భద్రకాళి పూజ, 24వ తేదీ గురువారం నిత్య పూజలు, ఉదయం 5 గంటలకు అగ్ని గుండం దాటుట, గరుడ సేవ పట్టణ పురవీధుల్లో ఊరేగింపు, 25వ తేదీ శుక్రవారం తెల్లవారుజామున 4గంటలకు స్వామివారల పుష్ప రథోత్సవం, 8 గంటలకు నిత్యపూజా విధులు, 11 గంటలకు పూర్ణాహుతి చక్రతీర్థం, రాత్రి పుష్పయాగం దేవతోద్వాసన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా ఆలయ భక్త బృందం సభ్యులు మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలలో భాగంగా హాజరయ్యే భక్తులకు ప్రతిరోజు తీర్థ ప్రసాదా లతో పాటు మధ్యాహ్నం 1 గంటలకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుందన్నారు.

## వ్యాయామం చేయడం అలవర్చుకోవాలి : సంతోష్

**గజ్వేల్ టౌన్, ఏప్రిల్ 20 (ప్రభాతవార్త):** ప్రతి ఒక్కరూ వ్యాయామం, నడక అలవర్చుకోవాలని సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్‌సి.సంతోష్ అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా గజ్వేల్‌లో సూర్య నమస్కారాల టీం సభ్యులు చేపడుతున్న వ్యాయామం, సూర్య నమస్కారాల కార్యక్రమంలో ఆదివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్‌లో సూర్య నమస్కారాల టీం సభ్యులు ప్రతి నిత్యం వ్యాయామం, సూర్య నమస్కారం చేస్తూ ప్రజలకు స్ఫూర్తిగా నిలుస్తున్నారని అభినందించారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యం బాగుండాలంటే వ్యాయామం తప్పనిసరిగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సూర్య నమస్కారాల టీం సభ్యులు, ద్వారకా వెంచర్ సభ్యులు, ఫ్రెండ్స్ ఫర్ యు అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీలకు సామూహిక సీమంతాలు

**మర్కుక్, ఏప్రిల్ 20 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని ఇప్పలగూడెం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో శనివారం అంగన్వాడీ టీచర్ నాగలక్ష్మి ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు రకాల పిండి వంటలు, పండ్లు, సీట్లతో గర్భిణీ స్త్రీలను సాంప్రదాయ పద్దతిలో సీమంతాలు నిర్వహించడం జరిగింది. అంగన్వాడీ టీచర్ నాగలక్ష్మి మాట్లాడుతూ గర్భిణీలు తీసుకోవాల్సిన పౌష్టికాహారంపై పలు సూచనలు చేశారు. తల్లి, పుట్టనబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉండాలంటే జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సుగుణ, లత, ఆశా వర్కర్ వెంకటమ్మ, వివో లీడర్ హారిక తదితరులు పాల్గొన్నారు.



అంగన్‌వాడీ కేంద్రంలో సీమంతాలు నిర్వహిస్తున్న దృశ్యం

# శ్రీ వెంకటేశ్వరాలయంలో ఘనంగా శిఖర ప్రతిష్ఠ

**గజ్వేల్, ఏప్రిల్ 20 (ప్రభాతవార్త):** గజ్వేల్ పట్టణంలోని శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో 19వ వార్షిక బ్రహ్మోత్స వాల్లో భాగంగా ఆదివారం శిఖర ప్రతిష్ఠ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన పురోహితులు శేషం శ్రీనివాసచార్యులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్స వాలు ఈనెల 21వ తేదీ నుండి 26వ తేదీ వరకు జరుగనుండగా 21వ తేదీ సోమవారం అంకురార్పణ, అఖండ దీపారాధన, సాయంత్రం 6.30 గంటల నుండి సామూహిక శ్రీ విష్ణు సహస్ర నామ పారాయణ ఉత్సవ అనుఘ్నపూర్వక విశ్వక్సేన ఆరాధన, రక్షాబంధం దీక్షా స్వీకారం మృత్సం గ్రహణం అంకురార్పణ, అఖండ దీపారాధన మంగళశాసనం మంత్రపుష్పం తీర్థప్రసాద గోష్టి తదితర కార్యక్రమాలను నిర్వహించారు. ఐదు రోజుల పాటు జరిగే బ్రహ్మోత్సవాల్లో పాల్గొనే భక్తులకు ప్రతిరోజు తీర్థ ప్రసాదాలతో మహా అన్న ప్రసాదం వితరణ ఉంటుందన్నారు.

ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మాజీ కౌన్సిలర్ సుభాష్‌చంద్రబోస్, పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షుడు రాజారాం, టిఎండి లక్ష్మణ్, ఏదెల్లి శ్రీనివాస్, అత్తెల్లి కిషన్, గీతా పారిశ్రామిక సంఘం అధ్యక్షుడు రాజాగౌడ్, తిరుపతిరెడ్డి, గాడిపల్లి శ్రీనివాస్, నాగరాజు, నిమ్మ రమేష్, నేతి శ్రీనివాస్, దొంతుల సత్యనారాయణ, సురేష్ ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



విమాన శిఖర ప్రతిష్టచేస్తున్న శ్రీనివాసచార్యులు



రఘునందన్‌రావుకు వినతిపత్రం అందచేస్తున్న శ్రీస్నేహ లేక్‌వ్యూ నివాసితులు

## ఎంపి గారు సమస్యలు పరిష్కరించండి..

**రామచంద్రాపురం, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:** పట్టణంలోని రామచంద్రారెడ్డి నగర్‌లోని శ్రీస్నేహ బీహెచ్ఈఎల్ లేక్‌వ్యూ రెసిడెన్సి నిర్వహణ కమిటి సభ్యులు మెదక్ ఎంపి రఘునందన్‌రావుకు సమస్యలను పరిష్కరించాలని ఆదివారం వినతిపత్రం అందచేశారు. ఎంపిగా విజయం సాధించాక తొలిమారు లేక్‌వ్యూకు చేరుకున్న ఎంపి రఘునందన్‌రావును ఘనంగా స్వాగతం పలికారు. గణపతి పూజా కార్యక్రమాల అనంతరం ఎంపిని శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా లేక్ వ్యూలో నెలకొన్న సమస్యలను ఎంపి దృష్టికి తీసుకుపోయారు. ఆక్యూపెన్సి సర్టిఫికెట్‌రాక మంజీర నీరు అందడం లేదని, స్వచ్ఛమైన తాగునీరు లేక అవస్థలు పడుతున్నామన్నారు. లేక్‌వ్యూ వాసులు ఎదుర్కొంటున్న సమ్యలను సావదానంగా విన్న ఎంపి రఘునందన్‌రావు సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామి చేయడంతో పాటు అప్పటికి అప్పుడు జీహెచ్ఎంసి అధికారులకు ఫోన్ చేసి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో భోగయ్య, గుండం మోహన్‌రెడ్డి, బాలమనోహర్, రామకృష్ణ గుప్త, సజీవ్ నాయర్, మధుసూదన్‌రెడ్డి, రామకృష్ణరెడ్డి, ఆనంద్‌రెడ్డి, శ్రీనివాస్‌రావు, సంజీవ్, రంజిత్, కృష్ణారావు, మహేశ్వర్‌రెడ్డి, జ్ఞానేశ్వర్, కల్ప. లక్ష్మీ, లక్ష్మీ నారాయణ, నారాయణరెడ్డి, బల్వంత్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, స్నేహ లేక్‌వ్యూ కాలనీ వాసులు, నిర్వహణ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

### -జిల్లా నాన్ పొలిటికల్ జేఏసి నాయకులు



మాట్లాడుతున్న జిల్లా నాన్ పొలిటికల్ జేఏసి నాయకులు

**పాపన్నపేట, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:** శాసనసభ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ చేసిన ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని మెదక్ జిల్లా నాన్ పొలిటికల్ జేఏసి నాయకులు కోరారు. ఆదివారం జేఏసి నాయకులు మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్సు పథకంతో (మహాలక్ష్మి) నష్టపోతున్న ఆటో డ్రైవర్ కుటుంబాలను ఆదుకుంటామని ఎన్నికల మెనిఫెస్టోలో పేర్కొన హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. మహాలక్ష్మి పథకంతో ఆటో డ్రైవర్లు ఈఎంఐ, చేసిన అప్పులు కట్టలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నట్లు వెల్లడించారు. ఆటో డ్రైవర్లకు చేసిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో మెదక్ జిల్లా నాన్ పొలిటికల్ జేఏసి అధ్యక్షులు మొహమ్మద్ జఫిరుద్దీన్, ఉపాధ్యక్షులు రాకేష్ గోస్వామి, కార్యనిర్వాహక కార్యదర్శి డి భూమయ్య మెదక్ పట్టణ అధ్యక్షులు మొహమ్మద్ ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

## గూడురుకు ట్రాక్టర్ ట్రాలీ అందజేత

**శివ్వంపేట, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :** మండలంలోని గూడూరు గ్రామ పంచాయతీకి చెత్త తీయడానికి ట్రాక్టర్ ట్రాలీ లేనందున ఇబ్బంది పడుతున్నారని మాజీ సర్పంచ్ స్వరాజ్యలక్ష్మీ శ్రీనివాస్ గౌడ్ ద్వారా విషయం తెలుసుకున్న హైకోర్టు సీనియర్ న్యాయవాది శివకుమార్ గౌడ్ గ్రామపంచాయతీకి ట్రాక్టర్ ట్రాలీను అందజేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ స్వరాజ్యలక్ష్మి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ అడగగానే గ్రామ పంచాయతీకి ట్రాక్టర్ ట్రాలీ అందించిన హైకోర్టు సీనియర్ న్యాయవాది శివ కుమార్ గౌడ్ గ్రామ ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు బేగరి నర్సయ్య, కొత్త కుమారి శ్రీనివాస్, గొల్ల శ్రీశైలం, బొట్టు సత్తయ్య, తీగల ముత్యాలు, తీగల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## దళితరత్న అవార్డుగ్రహీతకు సన్మానం

**హుస్నాబాద్ రూరల్, ఏప్రిల్ 20,ప్రభాతవార్త :** దళిత రత్న అవార్డు గ్రహిత, జాతీయ మాలమహానాడు నియోజకవర్గ కన్వీనర్ ఆరె కిశోర్‌ను జాతీయ మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న రాజు ఆదివారం రోజున మండలంలోని మాలపల్లి గ్రామంలో సత్కరించారు.ఈ సందర్భంగా వెన్న రాజు మాట్లాడుతూ కిశోర్ మాల మహానాడు నాయకుడిగా మాలల ఐక్యత,సంఘం ప్రతిష్టత కోసం దళితుల ఆర్థిక సామాజిక ఎదుగుదల కోసం చేసిన సేవలను గురించిన రాష్ట్ర ప్రభుత్వం తనకు ఈ అవార్డు ప్రకటించడం సంతోషకరమైన విషయమన్నారు.కిశోర్ రానున్న రోజుల్కోల మరిన్ని అవార్డులతో పాటు పెద్ద పెద్ద పదవులు అందుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సంఘం నాయకులతో పాటు తదితరులు ఉన్నారు.

## కెసిఆర్, హరీష్‌రావుల పుణ్యమే రంగనాయక్‌సాగర్

**చిన్నకోడూర్, ఏప్రిల్ 20,ప్రభాతవార్త :** మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్,మాజీ మంత్రి హరీష్‌రావుల పుణ్యమే వల్లనే రంగనాయక్ సాగర్ పూర్తయిందని మాజీ ఎంపిపి మానక్య రెడ్డి అన్నారు.రంగనాయక్ సాగర్ నిర్మాణం చేసినందుకు వారి పేర్లు చరిత్రలో నిలిచిపోయాతయన్నారు.ఆదివారం రోజున మండలంలోని కుమ్మరికుంట నిండుకుని చెక్‌డ్యాం నిండడంతో మాజీ సర్పంచ్ ఎల్లయ్య ఆధ్వర్యంలో కెసిఆర్,హరీష్‌రావుల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెప్ ప్రభుత్వం రైతులను పట్టించుకోవడంలో పూర్తిగా విఫల మైదన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ రాష్ట్ర ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదన్నారు. రైతుల కళ్లలో సంతోషం చూడాలనే ఉద్దేశంతోనే మాజీ మంత్రి,సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు తన సొంత ఖర్చులతో కల్వర్టును నిర్మాంచారని గుర్తుచేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు భూమరెడ్డి, పాపయ్య,మొండయ్య,రాజు, దేవయ్య, హన్మయ్యతో పాటు తదితరులు ఉన్నారు.



కెసిఆర్,కెటిఆర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న దృశ్యం



బుచ్చేష్‌యాదవ్‌కు నియామకపత్రాన్ని అందజేస్తున్న అమర్‌నాథ్

## లయన్స్ క్లబ్ మెదక్ రీజియన్ చైర్మన్‌గా బుచ్చేష్‌యాదవ్

**నర్సాపూర్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త :** లయన్స్ క్లబ్ మెదక్ రీజియన్ జోన్ చైర్మన్‌గా నర్సాపూర్‌కు చెందిన వనముల బుచ్చేష్‌యాదవ్ ఎన్నికయ్యారు. ఈ మేరకు హైదరాబాద్‌లోని లయన్స్ భవన్‌లో జరిగిన సమావేశంలో 2025-26 సంవత్సరానికిగాను లయన్స్ క్లబ్ మెదక్ రీజియన్ జోన్ చైర్మన్‌గా వనముల బుచ్చేష్‌యాదవ్ నియమితులయ్యారు. లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ అమర్‌నాథ్ చేతులమీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ అమర్‌నాథ్, ఎల్ఎన్ నాగరాజు, లయన్ శ్రీనివాస్ రెడ్డి, లయన్స్ క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం

### పాల్గొన్న డిసిసి ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి

మనూర్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త: మండల పరిధిలోని బాధల్‌గావ్‌లో పంచలింగేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవాన్ని పురష్కరించుకుని ఆదివారం నిర్వహించిన పార్వతీ పరమేశ్వరుల కళ్యాణోత్సవంలో డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న చంద్రశేఖర్‌రెడ్డిని ఆలయ కమిటి బాధ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. చంద్రశేఖర్‌రెడ్డితో పాటు కాంగ్రెస్ నాయకులు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

## జిడిఆర్ పాఠశాలలో గ్రాడ్యుయేషన్‌డే

**వర్గల్, ఏప్రిల్ 20 (ప్రభాతవార్త):** గజ్వేల్ పట్టణంలోని జిడిఆర్ పాఠశాలలో యుకెజి విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని పాఠశాల కరస్పాండెంట్ విజయలక్ష్మి నర్సింహారెడ్డిల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలంటే క్రమ శిక్షణతో పాటు మంచిగా చదువుకోవాలని తెలిపారు. పాఠశాలలో యుకెజి విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల చిన్నారుల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పార్వతీ పరమేశ్వరుల కళ్యాణంలో నగేష్ శెట్కార్ దంపతులు

**మనూర్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:** మండల పరిధిలోని బాధల్‌గావ్‌లో పంచలింగేశ్వర స్వామి ఆలయ 6వ వార్షికోత్సవాలను పురష్కరించుకుని ఆదివారం నిర్వహించిన పార్వతీ పరమేశ్వర కళ్యాణమహోత్సవంలో ఉమ్మడి మెదక్ జిల్లా ప్రణాళిక సంఘం మాజీ సభ్యులు నగేష్‌కుమార్ శెట్కార్ తన సతీమణి మాలాదేవి శెట్కార్‌తో కలిసి పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. ఆలయానికి చేరుకుని నగేష్‌కుమార్ శెట్కార్ దంపతులకు ఆలయ కమిటి బాధ్యులు ఘనంగా సత్కరించి తీర్థ ప్రసాదాలు అందచేశారు.

## ఆర్టీసి జెఏసి కమిటీ చైర్మన్‌గా మల్లేశం

సిద్దిపేట ప్రభాతవార్త ప్రతినిధి



ఆర్టీసి నూతన కార్యవర్గం

ఆర్టీసి జెఏసి నూతన కమిటీ చైర్మెన్‌గా ఎన్ మల్లేశంను నియమించినట్లు సంఘం రాష్ట్ర జెఏసి కన్వీనర్ మౌలానా,రాష్ట్ర నాయకులు రవిందర్‌లు తెలిపారు.ఆదివారం రోజున సిద్దిపేట బస్‌డిపోలో జెఏసి కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన చైర్మెన్‌గా మల్లేశంతో పాటు వైస్ చైర్మెన్‌గా రాజయ్య, కన్వీనర్‌గా సిహెచ్ రాజయ్య,కోకన్వీనర్,కోశాధికారిగా ఎండి మారుద్దిన్‌లతో పాటు సలహాదారులుగా బిఎస్‌గౌస్,కెఎం రెడ్డి,ఎండి మీనాజ్, బాలకిషన్, అశోక్, ఎల్లయ్య, బాలయ్య, అక్బర్, శ్రీను,సుజాత,విమలలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టీసీలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై రాష్ట్ర జెఏసి పిలుపు మేరకు మే 7వ తేదీ నుండి జరగబోయే ఆర్టీసి సమ్మె నిమిత్తం ఈ కమిటీని ఏర్పాటుచేయడం జరిగిందన్నారు.

## మాజీ మంత్రి హరీష్‌రావుకు ఆహ్వానం

మర్కుక్, ఏప్రిల్ 20 (ప్రభాతవార్త): మండల పరిధిలోని పాములపర్తి గ్రామ మాజీ సర్పంచ్ మేకల చంద్రకళ కనకయ్య కోడలు సంధ్య వివాహం ఈనెల 23న గౌరారంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించనుండగా మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావును వారు మాజీ ఏఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్‌తో కలిసి వివాహానికి హాజరుకావాలని ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా హరీష్‌రావు వివాహానికి తప్పకుండా హాజరై నూతన దంపతులను ఆశీర్వదిస్తానని తెలిపినట్లు పేర్కొన్నారు.

## వేలాడుతున్న విద్యుత్ వైర్లు-పట్టించుకోని అధికారులు

### -భయాందోళన చెందుతున్న అన్నదాతలు

**ఝరాసంగం, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన ఝరాసంగం గ్రామానికి చెందిన రుద్రప్ప సజ్జనార్‌కు చెందిన వ్యవసాయ పొలంలో విద్యుత్ వైర్లు వేలాడుతున్నాయి. రైతు పొలంలో విద్యుత్ వైర్లను దాటాలంటే రైతు తల దించుకుని అవతలిఎ వైపుకు పోవాల్సి వస్తోంది. తల దించకుండా అలాగే వెలితే నిండు ప్రాణం విద్యుత్ తీగలకు బలికాక తప్పని దుస్థితి నెలకొంది. నేలకు తాకుతునన విద్యుత్ వైర్లను సరిచేయాలని పలు మార్లు విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకుపోయినా పట్టించుకోవడంలేదని విచారం వ్యక్తం చేస్తున్నాడు. పొలంలో ట్రాక్టర్‌తో భూమిని దున్నేందుకు సాహసించలేకపోతున్నాని రైతు ఆందోళన వ్యక్తం చేస్తున్నాడు. ఇప్పటికైన విద్యుత్ అధికారులు స్పందించి వేలాడుతున్న వైర్లను సరిచేయలని వినతి చేస్తున్నాడు.



ఝరాసంగంలో రైతు తలకు తగిలేలా వేలాడుతున్న విద్యుత్ వైర్లు



వనదుర్గమ్మ దర్శనానికి బారులుతీరిన భక్తులు(ఇన్‌సెట్‌లో వనదుర్గమ్మ)

## ఏడుపాయల్లో భక్తుల సందడి

**పాపన్నపేట, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:** ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయం ఆదివారం భక్తులతో సందడిగా మారింది. ఆయా ప్రాంతాల నుంచి భక్తులు పెద్దసంఖ్యలో అమ్మవారి నామాన్ని స్మరిస్తూ చేరుకోవడంతో ఆలయ పరి సరాలు అమ్మవారి నామస్మర్మణతో మార్మోగాయి. ఆలయానికి చేరుకున్న భక్తులు మొక్కుబడిలో భాగంగా అమ్మవారికి తలనీలాలు సమర్పించి మంజీర పాయల్లో పుణ్యస్నానాలు ఆచరించి బోనాలు సమర్పించి ఒడిబియ్యం నింపి కుంకుమార్చన పూజలు నిర్వహించారు. అర్చకులు శంకరశర్మ, పార్థివశర్మ, రాముశర్మ, నాగరాజుశర్మ వేదమంత్రాలు వల్లిస్తుండగా భక్తులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు అమ్మవారి దర్శనానికి ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా ఆలయ ఈఓ చంద్రశేఖర్, ఆలయ సిబ్బంది శ్రీనివాస్, ప్రతాపరెడ్డి, శ్యాం, బత్తిని, నర్సింలు, రాజు, వరుణాచారి తదితరులు తగు ఏర్పాట్లు చేశారు. ఆలయ పరిసరాల్లో ఎస్ఐ శ్రీనివాస్‌గౌడ్ తన సిబ్బందితో నిఘా ఏర్పాటు చేశారు.

## ఘనంగా ఈస్టర్ సండే వేడుకలు



కంగ్టిలో ఈస్టర్ పండగను జరుపుకుంటున్న క్రైస్తవులు

**కంగ్టి, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:** మండల కేంద్రంతోపాటు తుర్కవాడగావ్, సుక్కల్ తీర్థ్, బోర్గి, తడ్కల్ తదితర గ్రామాల్లో ఆదివారం క్రైస్తవులు ఈస్టర్ సండే పర్వదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. గ్రామాల్లోని ఏసుప్రభువు సిలువ వద్ద క్రైస్తవులు చిన్నారులతో ప్రార్థనలు చేశారు.

## బాదల్‌గావ్‌లో పార్వతీ పరమేశ్వరు కళ్యాణోత్సవం



బాదల్‌గావ్‌లో పార్వతీ పరమేశ్వరు కళ్యాణ మహోత్సవం దృశ్యం

**మనూర్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:** మండల పరిధిలోని బాధల్‌గావ్‌లో ఆదివారం పార్వతీ పరమేశ్వరు కళ్యాణ మహోత్సవం కనుల పండువగా కొనసాగింది. గ్రామంలోని పంచలింగేశ్వర ఆలయం వార్షికోత్సవాలను పురస్కరించుకుని ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తుల సమక్షంలో కళ్యాణాన్ని కమనీయంగా నిర్వహించారు. సకల మత స్థాపకులు శ్రీ కాశీనాథ్ బాబ ఆధ్వర్యంలో కొనసాగిన ఆలయ వార్షికోత్సవ కార్యక్రమానికి బాధల్‌గావ్ గ్రామస్థులతో పాటు పరిసర గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకుని పూజ కార్యక్రమాలు నిర్వహించారు.

## నేడు భూభారతి చట్టంపై అవగాహన : ఆర్‌డిఓ

**జహీరాబాద్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:** ఈ నెల 21న జహీరాబాద్ డివిజన్ పరిధిలోని జహీరాబాద్, మొగుడంపల్లి, రాయికోడ్ మండలాల్లో భూ భారతి చట్టంపై అవగాహన సదస్సును నిర్వహిస్తున్నట్లు ఆర్‌డిఓ రాంరెడ్డి తెలిపారు. మొగుడంపల్లిలో ఆజాన్ ఫంక్షన్ హాల్‌లో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు, రాయికోడ్ పటేల్ ఫంక్షన్ హాల్‌లో మధ్యాహ్నం 1.30 గంటల నుంచి 3.30 గంటల వరకు, జహీరాబాద్ పరిధిలోని పస్తాపూర్‌లోని ఎస్వీ ఫంక్షన్ హాల్‌లో మధ్యాహ్నం 3.30 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు అవగాహన సదస్సులో భూభారతి చట్టంపై అవగాహన కల్పిస్తామన్నారు. ఆయా మండలాల ప్రజలు తమ తమ మండలాల్లో కొనసాగే అవగాహన కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో చేరుకుని భూ భారతిపై అవగాహన పొందాలని ఆర్‌డిఓ రాంరెడ్డి సూచించారు.

## సిఎస్ఐ చర్చిలో ఘనంగా ఈస్టర్ పండుగ వేడుకలు



కొవ్వొత్తులను వెలిగించి సిలువ చుట్టు ప్రదర్శనలు చేస్తున్న మహిళలు

**నర్సాపూర్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త :** పట్టణంలో ఆదివారం గుడ్ ఫ్రైడేను పురస్కరించుకొని సిఎస్ఐ చర్చ్‌లో ఈస్టర్ పండుగ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. 40 రోజులు పాటు ఉపవాసాలు ప్రార్థనలు చేసి గుడ్ ఫ్రైడేనాడు క్రీస్తు మరణించి తిరిగి మూడో నాడు లేచిన రోజును ఆదివారం ఈస్టర్‌పండగ జరుపుకుంటారు.ఈ సందర్భంగా సిఎస్ఐ చర్చ్‌లో తెల్లవారు జామున శిలువ ఆరాధన కార్యక్రమంలో సంఘస్తులందరూ కలిసి పాటలు పాడారు.అంతేగాక ప్రార్థనలు చేయగా వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన ప్రజలు ప్రార్థనలో పాల్గొన్నారు. ఆరాధన అనంతరం సిలువ చుట్టూ మహిళలు క్యాండిల్స్ పట్టుకొని ప్రదర్శనలు చేస్తూ పాటలు పాడుతారు. ఈ ఆరాధనలో చర్చ్ ప్రెస్ బైటర్ ఇంచార్జ్ రెవ సందీప్ గురువులు, కమిటీ సభ్యులు, మరియు సంఘస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కరాటే ఆత్మరక్షణకు దోహదం : ఎస్ఐ

**నర్సాపూర్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త :** కరాటే ఆత్మరక్షణకు దోహద పడుతుందని ఎస్సై బి.లింగం అన్నారు. నర్సాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రెంజుకి షూటో కాన్ కరాటే పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షలకు ముఖ్యఅతిథిగా ఎస్సై లింగం పాల్గొనగా ఎగ్జామినర్స్ మాస్టర్ నగేష్, మాస్టర్ జి అశోక్, మాస్టర్ సత్యనారాయణ, మాస్టర్ నరసింహ ఆధ్వర్యంలో నిర్వహించారు. పరీక్షలకు నర్సాపూర్, మెదక్, అన్నారం, రుస్తుంపేట్, కౌడిపల్లిలకు చెందిన 80 మంది విద్యార్థులు హాజరయ్యారు. పరీక్షల్లో ఎల్లో, గ్రీన్,ఆరెంజ్,బ్లూ, బ్రౌన్ బెల్టులు సాధించారు. రుస్తుంపేటకు చెందిన శ్రీకాంత్ నవీన్, చందన, నరేందర్, సాయి, గణేష్, ఎం సాయి, సిద్ధార్థ, హేమంతులు బ్లాక్ బెల్టులను సాధించారు. అదేవిధంగా ఏం ప్రసన్న బ్లాక్ బెల్ట్ ఫస్ట్ డాన్ సాధించింది. ఈ కరాటే పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు.



కరాటే పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులతో ఎస్ఐ లింగం

# రోడ్డుపై యువకుడి దారుణ హత్య

## ముగ్గురు యువకులు కలిసి దాడి.. ఒకరికి గాయాలు.. పాత కక్షలే కారణం

**ఎల్.బి.నగర్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త:** ఓ యువకుడుని నడిరోడ్డుపై హత్యచేసిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. చాలాకాలంగా మాటువేసిన యువకులు టిఫిన్ చేస్తున్న యువకుడిని కత్తితో పొడిచి హత్య చేశారు. పాత కక్షల నేపథ్యంలో ఈ హత్య జరిగినట్లు పోలీసులు భావిస్తున్నారు. ఈ సంఘటన చైతన్యపురి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... నాగోల్ గ్రామానికి చెందిన పంగ మనోజ్(21) ఆదివారం స్నేహితుడు బందెల వంశీతోకలిసి నాగోల్‌లోని రాజుగారి బిర్యానీ హోటల్ సమీపంలోని మొబైల్ సైకిల్ టిఫిన్ బండి దగ్గర వంశీ నిలబడి టిఫిన్ చేస్తున్నాడు. వంశీ యాక్టివాపైన కూర్చొని టిఫిన్ చేస్తుండగా అదే సమయంలో గతంలో మనోజ్ స్నేహితుడైన జయపురి కాలనీకి చెందిన సంజయ్ (27) అతని స్నేహితులు మహేష్, మరో యువకుడు పల్సర్ బైక్‌పై వెనక నుండి వచ్చారు. ముగ్గురు వ్యక్తులలో సంజీవ్ వెంట తెచ్చుకున్న కత్తితో యాక్టివాపై కూర్చుని టిఫిన్ చేస్తున్న మనోజ్ వెనక నుండి మెడ గట్టిగా పట్టుకొని కడుపులో కత్తితో పొడవుగా యాక్టివాపై నుండి కింద పడిపోయాడు. కిందపడిపోయిన మనోజ్‌ను సంజయ్ వెంట వచ్చిన ఇద్దరు స్నేహితులు గట్టిగా పట్టుకోగా సంజయ్ కత్తితో గొంతు కోశాడు. వంశీ అడ్డుకునే ప్రయత్నం చేయగా సంజయ్ కత్తితో పొడవగా వంశీ ఎడమచేయికి తీవ్ర గాయమైయింది. అనంతరం మనోజ్‌ను కడుపు, చేతులు, తలపై కత్తితో దాడి చేసి తీవ్రంగా గాయపరచగా అతను అక్కడికక్కడే మృతి చెందాడు. మనోజ్‌పై దాడి జరిగిన విషయాన్ని వంశీ వెంటనే ఫోన్ చేసి మనోజ్ సోదరుడు పంగ మధుకు సమాచారం అందించాడు. వంశీ సమాచారం మేరకు వెంటనే మధు, తల్లి చెల్లెలు వెంటనే సంఘటన స్థలానికి వెళ్లారు. అప్పటికే మనోజ్ రక్తపు మడుగులో మృతిచెంది ఉన్నాడు. అయితే 2023 ఏప్రిల్‌లో మనోజ్, సంజయ్‌కి మధ్య గొడవ జరగగా సంజయ్‌ని మనోజ్ కత్తితో పొడవగా అతనికి గాయాలు కాగా హత్యాయత్నం కింద ఎల్బీనగర్ పోలీస్‌స్టేషన్‌లో మనోజ్‌పై కేసు కూడా నమోదయింది. మనోజ్ సంజయ్‌లకు సంబంధించిన గొడవ విషయంలో కొన్నిరోజుల క్రితం గ్రామ పెద్దల సమక్షంలో కూర్చొని సందీ కుదుర్చుకున్నారు. పెద్దల మధ్య జరిగిన ఒప్పందం ప్రకారం సంజయ్ కు మూడు లక్షల రూపాయలు ఇచ్చి కాంప్రమైజ్ అయినట్లు మృతుడి సోదరుడు మధు తెలిపారు. పెద్దల సమక్షంలో మాట్లాడుకుని సందీ కుదుర్చుకున్నప్పటికీ సంజయ్ మాత్రం పాత కక్షలు దృష్టిలో పెట్టుకొని మనోజ్‌ను కత్తితో పొడిచి హత్య చేశాడని మధు కుటుంబ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పాత కక్షలు దృష్టిలో పెట్టుకొని పథకం ప్రకారం మహేష్ అతని స్నేహితులతో కలిసి హత్య చేశాడని మృతుడి కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. సమాచారం తెలుసుకున్న చైతన్యపుర పోలీసులు సంఘటన స్థలాన్ని చేరుకొని అత్యకు సంబంధించి విచారణ ప్రారంభించారు. మృతుడి సోదరుడు పంగ మధు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మనోజ్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించగా నాగోల్‌లో అంత్యక్రియలు నిర్వహించగా యువకులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. స్థానికంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీసులు బందొబస్తు ఏర్పాటు చేశారు. కాగా మనోజ్ ను హత్య చేసిన ముగ్గురు యువకులు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. పరారీల ఉన్న నిందితుల కోసం గాలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



హత్యకు గురైన మనోజ్ (ఫైల్‌ఫొటో)

# సైనికులను, రైతులను గాలికి వదిలివేసిన ప్రభుత్వాలు

## బిజెకెపి రాష్ట్ర అధ్యక్షుడు సురేంద్రనాథ్

**సైఫాబాద్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త:** దేశ సరి హద్దుల్లో ప్రాణాలను ఫణంగా పెట్టి రాత్రిభవళ్ళు కావలాకాసిన సైనికులను, దేశానికి అన్నం పెడు తున్న రైతులను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించు కోకుండా గాలికి వదిలివేస్తున్నాయని భారతీయ జవాన్ కిసాన్ పార్టీ (బిజేకేపి) రాష్ట్ర అధ్యక్షుడు గండే సురేంద్రనాథ్ అగ్రహం వ్యక్తం చేశారు. జై జవాన్, జై కిసాన్ అనే నినాదంతో తమ పార్టీ అవ తరించిందని స్పష్టం చేశారు. ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరి గింది.

సమావేశంలో ముఖ్య అతిధులుగా పార్టీ జాతీయ అధ్యక్షుడు నారాయణ ప్రభాకర్ అంకుష్, జాతీయ సమన్వయ కర్త సుదర్శ్ మోహన్‌రావు పాల్గొ న్నారు.

ఈ సందర్భరంగా సురేంద్రనాథ్ మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న అన్యాయాలను, అక్రమాలను అరికట్టడానికి తమ పార్టీ పనిచేస్తుందని, దేశం కోసం పోరాడిన సైనికులు, రైతులు ఏకం కావాలని పిలుపునిచ్చారు. సుస్థిరమైన పరి పాలన కోసం ప్రజలతో కలిసి ప్రభుత్వాలు పనిచేయాలని ఆయన డిమాండ్‌చేశారు.

ప్రజా సమస్యలు పరి ష్కారానికి పార్టీ ప్రభుత్వాలపై పోరాటాలు చేస్తుం దని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో పార్టీ జాతీయ నాయకుడు జగ్‌బీర్‌సింగ్, తెలుగు రాష్ట్రాల నాయకులు పి.సత్యప్రసాద్‌రావు, దుగ్గి రెడ్డి నరసింహారెడ్డి, జి.ప్రశాంత్, డి.నారాయణ రెడ్డి, రజీత, సునీత, మంజుల పాల్గొన్నారు.

# రండి బాబూ రండి..

## లక్షల్లో ఇంటర్ సీట్ల అమ్మకాలు
## సొమ్ము చేసుకుంటున్న యాజమాన్యాలు
## ఒక్కో విద్యార్థికి ఏడాదికి మూడున్నర లక్షల పైమాటే
## ముందస్తు అడ్మిషన్లకు అనుమతి లేకున్నా బేఖాతర్
## పట్టించుకోని ఇంటర్మీడియట్ బోర్డు



**హైదరాబాద్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త** పదో తరగతి పరీక్షల ఫలితాలు ఇంకా వెలువడ లేదు. పరీక్షలురాసిన విద్యార్థుల తల్లిదండ్రులు ఇంటర్మీడియట్ అడ్మిషన్ల కోసం నగరానికి పరుగెడుతున్నారు. అయితే కార్పొరేట్ కాలేజీల్లో సీట్ ముందే బుక్‌చేసుకుంటే కొంత రాయితీ ఇస్తామంటూ.. విద్యార్థుల పరీక్షల తర్వాత అడ్మిషన్ కోసం వస్తే అప్పటిలోగా ఫీజులు మరింత పెరుగుతాయంటూ ప్రచారం చేస్తుండడంతో తల్లిదండ్రులను ఆందోళనలోకి నెట్టేసి అధికఫీజులను దండుకుంటున్నాయి. ఫలానా కాలేజీలోని, ఫలానా బ్రాంచీలో ఇంటర్మీడియట్ చదివిస్తే జెఇఇలో, ఎంసెట్‌లో ఈ ఏడాది మంచి ర్యాంకులు వచ్చాయని.. తద్వారా బిటెక్ సీటు మంచి కాలేజీలో వస్తుందన్న ఆశతో తల్లిదండ్రులు తమ పిల్లలను కార్పొరేట్, ప్రముఖ ప్రైవేటు కాలేజీల్లో చేర్పిందుకు ఆసక్తి చూపుతున్నారు. ఇంటర్ బోర్డు నిర్ణీత ఫీజుల విధానాన్ని పట్టించుకోవడం లేదు. దీంతో ప్రైవేటు యాజమాన్యాలు ఇష్టారాజ్యంగా వసూలు చేస్తున్నాయి. ఇంటర్ మొదటి సంవత్సరంలో ఏటా సగటున 4.50 లక్షల మంది ప్రవేశాలు పొందుతున్నారు. 2 లక్షల మంది ప్రభుత్వ కాలేజీలు, కేజీబీవీలు, ఆదర్శ పాఠశాలలు, గురుకులాల్లో చేరుతుంటే, మిగిలిన 2.50 లక్షల మంది ప్రైవేటు కాలేజీల్లో చేరుతున్నారు. రాష్ట్రంలో సుమారు 1500 ప్రైవేటు జూనియర్ కాలేజీలున్నాయి. ఇందులో 500కు పైగా కాలేజీలున్న నాలుగు కార్పొరేట్ సంస్థలే హవా కొనసాగిస్తున్నాయి. దాదాపు1.80వేల మంది ఈ కాలేజీల్లో చేరుతున్నారు. ఈ నేపథ్యంలో కార్పొరేట్ కాలేజీలు ముందే ప్రవేశాల ప్రక్రియలు కొనసాగిస్తున్నాయి. టెన్త్ పరీక్షా ఫలితాలు ఇంకా వెలువడలేదు. ఈ నేపథ్యంలో టెన్త్ పూర్తయిన విద్యార్థులకు భవిష్యత్తును నిర్ణయించేది ఇంటర్మీడియెట్టేనని. ఇక్కడే అసలైన పునాది అంటూ రపచారం హోరెత్తిస్తున్నాయి. అత్యాధునిక పద్ధతుల్లో బోధన, నిష్ణాతులైన సిబ్బంది, కొన్నేళ్ళుగా వస్తున్న పరీక్షల ఫలితాలను తల్లిదండ్రులకు వివరిస్తూ ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నాయి. దీంతో నగరంలో కార్పొరేట్, ప్రముఖ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీల్లో లక్షల కొద్దీ ఫీజులు కట్టడం కోసం సతమతం అవుతున్న తల్లిదండ్రుల ఆందోళనకు గురవుతున్నారు. కార్పొరేట్ కాలేజీలు హాస్టల్ వసతి కలుపుకొని రూ.5లక్షల నుండి 3 లక్షల వరకు తీసుకుంటున్నాయి. నోటికి వచ్చిందే ఫీజు అన్నట్లుగా అడ్డగోలుగా నిర్ణయించి రూ.10,500 అడ్వాన్స్‌గా తీసుకొని రిజిస్ట్రేషన్లు చేసుకుంటున్నాయి. ఆయా కాలేజీల్లో చదివిస్తే తమ పిల్లలకు మంచి చదువు వస్తుందని, మంచి ర్యాంకు వస్తుందన్న ఆశలతో తల్లిదండ్రులు అపుపలు చేసి మరీ అడిగినంత ఫీజు చెల్లిస్తున్నారు.

మరోవైపు నగరానికి చెందిన కొన్ని కార్పొరేట్ విద్యాసంస్థలు అడ్మిషన్ల ప్రక్రియ కొన్ని బ్లాకుల్లో పూర్తిచేసి కొత్త బ్లాక్‌లను ఓపెన్ చేస్తున్నారు. మరికొన్ని ప్రైవేటు కాలేజీ అడ్మిషన్లు కోసం విద్యార్థుల వివరాలు సేకరించి వారి తల్లిదండ్రులకు ఫోన్లుచేసి బంగారు భవిష్యత్తు అందిస్తామంటూ ప్రలోభాలకు గురిచేస్తున్నాయి. ఒక్కసారి కాలేజీని సందర్శించంటూ పదే పదే ఫోన్లు చేయించడం మామూలుగా మారింది. ఎంసెట్, జెఇఇ, నీట్ విద్యార్థుల కోసం కళాశాలలు ఏజెంట్లను కూడా నియమించుకుని వారి ద్వారా విద్యార్థుల తల్లిదండ్రులను ఫోన్లలో సంప్రదించడం, కలవడం, అడ్మిషన్లు బుక్ చేసుకోవడం, పసందైన వంటకాలతో రుచి చూపించడంలాంటి కార్యకలాపాలు ప్రారంభించాయి. తమ విద్యాసంస్థలో ముందుగా చేరితే ఫీజులో రాయితీ ఇస్తామంటూ ఆఫర్లు ప్రకటిస్తున్నాయి. అయితే ఇంటర్‌మీడియట్ మొదటి సంవత్సరం అడ్మిషన్ల కోసం వరుసగా వస్తున్న ఫోన్లు, ఎస్ఎంఎస్‌లతో తల్లిదండ్రులు విస్తుపోతున్నారు. అయితే ప్రతిఏటా నగరంలో వేల సంఖ్యలో విద్యార్థులు కార్పొరేట్ విద్యాసంస్థలో చదువుకుంటుండగా.. మళ్లీ తల్లిదండ్రులు తమ పిల్లలను కార్పొరేట్ కళాశాలల్లో చేర్చేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఒక్కసారి కాలేజీని సందర్శించండంటూ పదే పదే టెలికాలర్స్ ద్వారా ఫోన్లు చేయించడం మామూలుగా మారింది. 2025-26 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు నోటికేషన్ విడుదల కాకుండానే అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభించవద్దని ఇటీవల ఇంటర్మీడిఎట్ బోర్డు హెచ్చరికలు జారీ చేసినా వాటిని పట్టించుకునేవారు లేకుండా పోవడం గమనార్హం. దీంతో తల్లిదండ్రుల ఆశలను సొమ్ము చేసుకుంటున్న యాజమాన్యా లను చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

### కూల్ డ్రింకులో ఎలుకలు మందు కలిపి
# మహిళ ఆత్మహత్యాయత్నం
### చికిత్స పొందుతూ కూతురు మృతి

**కొంపల్లి, ఏప్రిల్ 20, ప్రభాతవార్త :** బాచుపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఓ అమానుష ఘటన చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం బాచుపల్లి ఆదిత్య గార్డెన్‌లోని హరిత ఆర్కేడ్ ఫ్లాట్ నెంబర్ 102లో నంబూరి సాంబశివరావు, భార్య నంబూరు కృష్ణపావని(32), కుమార్తె జశ్విక(4) నివాసం ఉంటున్నారు. కృష్ణ పావని కొద్ది కాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతోంది. అనారోగ్య సమస్యలతో తనకు ఏమైనా అయితే బిడ్డ అనాథ అవుతుందని భావించిన కృష్ణ పావని ఈనెల 18న సాయంత్రం మాజాబాటిల్ కూల్ డ్రింక్‌లో ఎలుకలు మందు కలుపుకొని తాగింది. ఆమె తాగడంతోపాటు కూతురు జెస్విక(4)ను పాయిజన్‌తో కూడిన కూల్‌డ్రింక్ తాగించింది. జెస్విక తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ 19వ తేదీ ఉదయం తీవ్రంగా వాంతులుకావడంతో భర్త సాంబశివరావు భార్య కృష్ణ పావనిని అడగడంతో జరిగిన విషయం తెలిపింది. వెంటనే సాంబశివరావు బాచుపల్లి పోలీసులకు సమాచారం ఇచ్చి చికిత్స కోసం కెపిహెచ్బిలోని ప్రసాద్ హాస్పిటల్‌కి తల్లి, బిడ్డని తరలించారు. తల్లి హాస్పిటల్లో ఐసీయూలోని ఎమర్జెన్సీ వార్డులో చికిత్స పొందుతుండగా పాప జస్వికా ఆరోగ్య పరిస్థితి విషమించడంతో ఆదివారం ఉదయం హుటాహుటిన రెయిన్బో చిల్డ్రన్స్ హాస్పిటల్‌కి తరలించారు. చికిత్స పొందుతూ జస్విక మృతి చెందగా తల్లి ప్రసాద్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతుంది. బాచుపల్లి ఎస్‌హెచ్ఓ జె ఉపేందర్‌రావు, సబ్ ఇన్‌స్పెక్టర్ హరీష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### ఓఆర్ఆర్‌పై ఘోర రోడ్డు ప్రమాదం
## ఇద్దరు సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు దుర్మరణం

**దుండిగల్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త :** మల్లంపేట సమీపంలో ఓఆర్ఆర్‌పై జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతిచెందాడు. ఈ సంఘటన దుండిగల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం, ఒడిశా రాష్ట్రం జైపూర్‌కు చెందిన గిర్దుడు భాను ప్రకాష్(36), అదే రాష్ట్రం రౌర్కెలకు చెందిన నళిని(36) ఇద్దరు సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు. కోకాపేటలోని యునైటెడ్ అమీగో అవెన్యూ అపార్ట్మెంట్‌లో వుంటున్నారు. ఆదివారం ఉదయం మేడ్చల్ నుండి పటాన్‌చేరువుకు ఓడి10టి1947 ఐ20 కార్‌లో బయలుదేరారు. సుమారు 4 గంటల ప్రాంతంలో మల్లంపేట ఓఆర్ఆర్ ఎగ్జిట్ 4ఏ దగ్గరకు రాగానే వారు ప్రయాణిస్తున్న కారు ఎలెక్ట్రికల్ పోల్‌ను ఢీకొట్టి పల్టీలు కొట్టడంతో కారులో ప్రయాణిస్తున్న ఇద్దరి తలకు బలమైన గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందారు. అతివేగం, అజాగ్రత్త కారణంగానే ప్రమాదం జరిగినట్లు తెలుస్తుంది. ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసుకున్న దుండిగల్ పోలీస్‌లు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం మేడ్చల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ సతీష్ తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## యువతి అదృశ్యం

**జీడిమెట్ల, ఏప్రిల్ 20, ప్రభాతవార్త :** ఓ యువతి అదృశ్యమైన సంఘటన సూరారం పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం సూరారం, ఆర్‌జికెలో నివాసం ఉంటున్న రాజ్‌కుమార్, ముదిరాజ్ మామిల్లా సూర్యకళ కుమార్తె మామిల్లా సమత(20) విద్యార్థి ఆదివారం కనిపించకుండాపోయింది. సమత తల్లిదండ్రులు చుట్టుపక్కల, తెలిసినవారిని అడిగినా అచూకి తెలియకపోవడంతో పోలీసులను ఆశ్రయించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

### వాహనాల తనిఖీలో
# హవాలా డబ్బు పట్టివేత

**బేగంబజార్, ఏప్రిల్ 20ప్రభాతవార్త:** సుల్తాన్‌బజార్ పోలీసులు నిర్వహించిన వాహన తనిఖీల్లో హవాలా డబ్బులు పట్టుబడింది. సుల్తాన్ బజార్ పోలీసు ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసచారి తెలిసిన వివరాల ప్రకారం శనివారం సాయంత్రం డబ్బులు హవాలా అవుతున్నట్లు పోలీసులకు విశ్వసనీయ సమాచార మేరకు హన్‌మాన్ టేకిడి వద్ద వాహన తనిఖీల్లో నిర్వహించారు. రెండు బైక్‌లపై ఇద్దరు వ్యక్తుల కదిలికలపై అనుమానం వచ్చి తనిఖీ చేశారు. రాంకోఠికు చెందిన పటేల్ లాల్‌బాయ్, ఖైరతాబాద్‌కు చెందిన మహమ్మద్‌షమి వద్ద బ్లాక్‌కవర్లలో డబ్బులు దొరికాయి. వాటి వివరాలు చెప్పకపోవడం, ఎలాంటి పత్రాలు చూపకపోవడంతో నాలుగు లక్షల 50 వేల నగదును సీజ్‌ను చేసి, ఇన్‌టాక్స్ శాఖ అధికారులకు డబ్బును అప్పచెప్పారు. రెండు, బైక్స్, మూడు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస చారి తెలిపారు. ఈ కేసును సుల్తాన్‌బజార్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



హవాలా డబ్బును పట్టుకున్న సుల్తాన్‌బజార్ పోలీసులు

## సమస్త మానవాళి కోసం రక్తాన్ని చిందించిన ఏసుక్రీస్తు

**సైఫాబాద్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త:** సర్వలోక రక్షణ నిమిత్తమై ఈ లోకానికి మానవ రూపంగా వచ్చి ఏ పాపంలేని పరిశుద్ధుడిగా జీవించి సమస్త మానవాళి కోరకు తన రక్తాన్ని ఏసుక్రిస్తు చిందించారని తెలంగాణ క్రిస్టియన్ జెఎసి ఛైర్మన్ జిలుకర రవికుమార్ చెప్పారు. రక్తంతో సర్వలోకానికి విముక్తి కలగజేయడానికి గుడ్ ఫ్రైడేనాడు ప్రాణాలను ప్రజలకోసం సమర్పించి తిరిగి ఆదివారం పునర్థానుడై మరణాని న్న జయించి తిరిగి లేచిన ప్రభువైన ఏసుక్రిస్తు ఈ లోకంలో వెలుగై ఉన్నారని ఆయన తెలిపారు.. ఆదివారం నాడిక్కడ ఈస్టర్ పండువను పురస్కరించుకుని బేతేలు ప్రార్థనా మందిరంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. లోకమునకు వెలుగై ఉన్న ప్రభువైన ఏసుక్రిస్తు నిజమైన రక్షకుడని, ఆయన యందు విశ్వాసం ఉంచిన ప్రతి ఒక్కరూ రక్షింపబడతారని చెప్పారు. ఈస్టర్ పండువ సందర్భంగా రాష్ట్రంలోని క్రైస్తవులందరికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం క్రైస్తవులను చూడాలని, అదుకోవాలని, వారికి రావాల్సిన సంక్షేమ పథకాలను అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సులేమాన్, థామస్ జాన్సన్, మహేష్‌తిమోతి, విశాల్, ప్రీతి, స్వప్న, శ్యామల పాల్గొన్నారు.

## మహిళలకు చీరల పంపిణీ

**చిక్కడపల్లి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త:** ఎపి సిఎం నారా చంద్రబాబు నాయుడు జన్మదినోత్సవం సందర్భంగా గాంధీనగర్‌లో టిడిపి నేత భవానీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆ పార్టీ నాయకుడు నైషదం సత్యనారాయణ మూర్తి, జె.దశరథ్, కట్టరాములు పాల్గొని మహిళలకు చీరలను పంపిణీ చేశారు. అదే విధంగా స్థానిక అమ్మవారి ఆలయంలో చంద్రబాబు ఆయురారోగ్యాలతో ఉండాలని విశేష పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో నేతలు నర్సింగ్‌గౌడ్, టి.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రెచ్చగొట్టే వ్యాఖ్యలు మానుకుని కేంద్రం చర్చలకు రావాలి

## తెలంగాణ గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్ డాక్టర్ రియాజ్

**చిక్కడపల్లి, ఏప్రిల్ 20ప్రభాతవార్త:** ప్రజాస్వామ్య వ్యవస్థలో హింసకు తావు ఉండకూడదని, భారత ప్రజాస్వామ్యం దెబ్బ వసంతాల రిపబ్లిక్ వేడుకలు జరుపుకుంటున్న సందర్భంలో మనుషులను హింసించడం బాధాకరమని, ప్రధానంగా ఛత్తీజ్‌గడ్ కేంద్రంగా జరుగుతున్న రాజ్యహింసను ప్రతిఒక్కరు నిరసించాల్సిందేనని తెలంగాణ గ్రంథాలయపరిషత్ ఛైర్మన్ డాక్టర్ రియాజ్ అన్నారు. ఆదివారం బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో ఆయన మాట్లాడారు. వెంటనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, మావోయిస్టులు అంగీకారం తెలపాలన్నారు. మావోయిస్టులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య జరుగుతున్న సంఘర్షణలో అమాయకులైన ఆదీవాసీలు బలౌతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదీవాసీలు ఈ దేశం మూలవాసీలు అని ఈరోజు ప్రభుత్వాలు చేస్తున్న ఎన్‌కౌంటర్ల ప్రక్రియ సరైంది కాదన్నారు. మరోవైపు మావోయిస్టు పార్టీ కాల్పులవిరమణకు అంగీకారం తెలిపింది కాబట్టి కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆ దిశగా అడుగులు వేయాలని డిమాండ్ చేశారు. ఏదైనా అభివృద్ధి దిశలో చర్చలు జరపాల్సిన సందర్భంలో వందలసంఖ్యలో ఆదీవాసీలను చంపే ప్రక్రియ సరైంది కాదన్నారు. ఎన్‌కౌంటర్లను బూటకపు ఎన్‌కౌంటర్లుగా మార్చే ప్రక్రియను మాత్రం కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. ఈ నేపథ్యంలో నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలలో శాంతి విరజిల్లాలని ఆయన ఆకాంక్షను వ్యక్తం చేశారు. కాగా మావోయిస్టు పార్టీ ఎదైతే ప్రకటించిన కాల్పుల విరమణకు కేంద్రం గౌరవించి ముందుకు సాగాలన్నారు. ఒక వైపు మావోయిస్టులు కాల్పుల విరమణకు అంగీకారం తెలుపుతుంటే మరో వైపు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా రెచ్చగొట్టే విధంగా ఒక తేదీలోగా మావోయిస్టులను ఏరిపారేస్తామని ప్రకటించడాన్ని చూస్తే భౌతికదాడులకు, రాజ్యహింసకు దారితీస్తుందన్నారు. ఉన్నతమైన స్థానంలో ఉండి, ప్రజలకు రక్షించాల్సిన హోం మంత్రి పై విధంగా మాట్లాడడం సరైంది కాదన్నారు. తక్షణమే శాంతి విరజిల్లాలి, ఆదీవాసీల ప్రాణాలకు భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.

## ఎమ్మెల్సీ కవితకు ఆహ్వానపత్రిక అందజేత

**సికింద్రాబాద్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :** సీతాఫల్‌మండి డివిజన్ మధురా నగర్ కాలనీలోని శ్రీబంగారు మైసమ్మదేవాలయం 9వ వార్షికోత్సవం సందర్భంగా ఈ నెల 23న నిర్వహించే అమ్మవారి కళ్యానోత్సవంలో పాల్గొనాల్సిందిగా కోరుతూ ఆలయ ఛైర్మన్ శ్రీ గుర్రం పవన్ గౌడ్ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అలకుంట హరి, ఆలయ సభ్యులు బాలిరెడ్డి, జగదీశ్వర్, శ్రీకాంత్ రెడ్డి, శైలందర్ శ్రీనివాస్, అజీజ్, అశోక్‌లు పాల్గొన్నారు.



ఎమ్మెల్సీ కవితకు ఆహ్వానపత్రం అందజేస్తున్న దృశ్యం

## రాజకీయ, పాలనా దురంధరుడు చంద్రబాబునాయుడు
### -టిడిపి గ్రేటర్ ప్రధాన కార్యదర్శి పలుస బాల్‌రాజ్‌గౌడ్

**చిక్కడపల్లి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త:** చంద్రబాబు కేవలం రాజకీయ నాయకుడే కాదని, ఎందరో విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసిన మార్గదర్శి అని టిడిపి గ్రేటర్ ప్రధానకార్యదర్శి, మాజీ కార్పొరేటర్ పలుస బాల్‌రాజ్‌గౌడ్ అన్నారు. ఆదివారం చిక్కడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయం వీధిలో ఎపి సిఎం చంద్రబాబు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీవారి ఆలయంతో పాటు శివాలయం, ఆంజనేయస్వామి అమ్మవారి ఆలయాల్లో చంద్రబాబు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ పూజలు నిర్వహించారు. చంద్రబాబు అంటేనే దార్శనికతకు మారుపేరని, దూరదృష్టితో అనేక సంవత్సరాల ముందుకు వెళ్లి ఆలోచిస్తారని, అందుకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటారని, అవసరమైన కార్యకలాపాలు రూపొందిస్తారన్నది ఆయనకున్న పేరు, తెలుగు రాష్ట్రాల అభివృద్ధిలో ఆయన ముద్ర చెరగనిదన్నారు. పాఠాలు నేర్చుకుంటూనే పాలనకు మెరుగులు దిద్ది, విప్లవాత్మక నిర్ణయాలతో తెలుగు నేలను పరిపుష్టం చేసిన రాజకీయ, పాలనా దురంధరుడు అని అన్నారు. కార్యక్రమంలో టిడిపి నేతలు చంద్రమోహన్‌గౌడ్, జి.శంకర్, యాదగిరి, ఉదయ్‌గుప్త, శ్రీనివాస్, వీణ, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# నిమ్స్ అగ్ని ప్రమాద ఘటనకు సిగిరెట్టే కారణం..!

## సిగరేట్ కేర్ లెస్ స్మోక్ వల్ల అగ్నిప్రమాదం.. 5వ ఫ్లోర్లో చెత్తను పడేస్తున్న సిబ్బంది

**హైదరాబాద్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త :** పంజాగుట్ట నిమ్స్ ఆస్పత్రి అత్యవసర వైద్య విభాగంలో అగ్ని ప్రమాద ఘటనకు సిగరెట్టే కారణమని అధికారులు నిర్ధారించారు. సిగరెట్, చెత్తతోనే అగ్ని ప్రమాదం జరిగిందని స్పష్టం చేశారు. బీడీ, సిగరెట్ కేర్ లెస్ స్మోక్ వల్ల అగ్నిప్రమాదం జరిగినట్లు గుర్తించారు. శనివారం సాయంత్రం అత్యవసర వైద్య విభాగంలోని ఐదో అంతస్తు ఆడిటోరియంలో చిన్నపాటి అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. కిటికీల నుంచి దట్టమైన పొగ బయటకు రావడంతో అందరూ భయభ్రాంతులకు గురయ్యారు. సమాచారం అందుకున్న అగ్ని మాపక సిబ్బంది సంఘటన స్థలికి చేరుకొని మంటలను అదుపు చేశారు. ఐదో అంతస్తులో రోగులు ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. పొగ కంట్రోల్‌లోకి వచ్చాక అగ్నిప్రమాదం ఎందుకు జరిగిందన్న కోణంలో దర్యాప్తు చేపట్టారు. లిఫ్ట్ పక్కన్న ఉన్న చెత్తలో తాగిన బీడీ, సిగరెట్ వేయడం వల్లే అగ్నిప్రమాదం జరిగిందని తేల్చారు. బీడీ, సిగరెట్ కేర్ లెస్ స్మోక్ వల్ల అగ్నిప్రమాదం జరిగినట్లు గుర్తించారు. మొదట సిగరెట్తో చెత్త అంటుకొని.. ఆ తర్వాత ఎలక్ట్రిసిటీ వైర్లకు అంటుకుందని నిర్ధారించారు. 5వ ఫ్లోర్ ఖాళీగా ఉండడంతో సిబ్బంది అక్కడ చెత్తను పడేస్తున్నారు. అక్కడే ఇతరులు సిగరెట్ తాగి పడేయడంతో ఈ ఘటన జరిగిందని పోలీసులు తేల్చారు.



నిమ్స్ (ఫైల్ ఫొటో)



కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేసిన యూత్ కాంగ్రెస్ నేతలు

### కేంద్ర ప్రభుత్వ తీరుపై
## యూత్ కాంగ్రెస్ నేతల నిరసన

**బేగంపేట ఏప్రిల్ 20, ప్రభాతవార్త :** కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ, రాహుల్‌గాంధీలపై కేంద్ర ప్రభుత్వం కక్ష్యపూరితంగా వ్యవహరించడంతో పాటు అక్రమ కేసులు నమోదు చేయడాన్ని నిరసిస్తూ సనత్ నగర్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ నాయకులు మహేష్ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం బేగంపేట రసూల్‌పురా చౌరస్తాలో కేంద్ర ప్రభుత్వం దిష్టి బొమ్మలను కాంగ్రెస్ యూత్ నేతలు దహనం చేసారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుపై వారు నిరసన వ్యక్తం చేయడంతో పాటు వారికి వ్యతిరేకంగా నినాదాలు చేసారు. రసూల్‌పురా లో ఆందోళణ చేస్తున్న యూత్ కాంగ్రెస్ నేతలను బేగంపేట పోలీసులు అదుపులోకి తీసుకుని రాంగోపాల్‌పేట పోలీసులకు అప్పగించారు. అనంతరం వారిని పోలీసులు విడుదల చేసారు. ఈ నిరసన కార్యక్రమంలో రాంగోపాల్‌పేట డివిజన్ ప్రశిడెంట్ మల్లిఖార్జున్, బేగంపేట డివిజన్ ప్రశిడెంట్ అమానుల్లాఖాన్, బన్సీలాల్‌పేట డివిజన్ ప్రశిడెంట్ ఐ.చిరంజీవి, నాయకులు మునీర్‌ఖాన్, శ్రీకాంత్‌చారి, సంతోష్‌తేజ, నోమాన్, అశోక్ యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## "ఇట్‌క్లా -2025 విశ్వ తెలుగు వెలుగు "పురస్కారాలు

**చిక్కడపల్లి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త:** తెలుగు భాష సంస్కృతి, కళలకు, జాతీయ, అంతర్జాతీయంగా మూడు దశాబ్దాలుగా సేవలందిస్తున్న ప్రముఖ సంస్థ, అంతర్జాతీయ సాంస్కృతిక, సారస్వత సంఘం(ఇట్కలా) ఆధ్వర్యంలో నగరంలో సంగీత, సాహిత్య ,సాంస్కృతిక ,సామాజిక, సేవలందిస్తున్న లబ్ద ప్రతిష్టుల ను గుర్తించి "ఇట్‌క్లా -2025 విశ్వ తెలుగు వెలుగు "పురస్కారాలతో సత్కరించబోతున్నట్లు ఆ సంస్థ అధినేత, సంస్కృతిరత్న డాక్టర్ కె.ధర్మారావు వివరించారు. నగరంలోని ప్రెస్‌క్లబ్ ఆడిటోరియంలో జరిగే ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి హాజరై పురస్కారాలను ప్రదానం చేస్తారన్నారు. పురస్కారాలను మృదంగ సామ్రాట్, డా. యెల్లా వెంకటేశ్వరరావు, ఎ.నటరాజ్, కళారత్న సి.రామకృష్ణ, బింగి నరేందర్‌గౌడ్‌లకు పురస్కారములను బహాకరించబోతున్నట్లు వివరించారు.

## చికెన్ ప్రియులకు గుడ్ న్యూస్

**హైదరాబాద్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :** మిగతా ప్రాంతాల్లో ఎలా ఉన్నా..ఆదివారం వస్తే చాలు గ్రేటర్ హైదరాబాద్‌లోని ప్రతీ ఇంట్లో చికెన్ లేదా మటన్ వండాల్సిందే. అయితే..గత కొంత కాలంగా బర్డ్‌ఫ్లూ వార్తలు వైరల్ కావడంతో అంతా చికెన్ తినేందుకు జంకుతున్నారు. దాని స్థానంలో మటన్ లేదా ఫిష్‌కు ప్రయారిటీ ఇస్తున్నారు. పలుచోట్ల చికెన్ ధరలు కూడా భారీగా పెరగడంతో దూరం పెట్టారు. అయితే..ప్రస్తుతం చికెన్ ప్రియులకు శుభవార్త లభించింది. చికెన్ ధరలు స్వల్పంగా తగ్గాయి. నగరంలో కిలో స్కిన్‌లెస్ చికెన్ రూ.220 నుంచి రూ.225 వరకు పలుకుతోంది. గతవారం రూ.260 వరకు అమ్మకాలు జరిపారు. అంతకు ముందు రూ.280 వరకు కూడా అమ్మకాలు జరిగాయి.



చికెన్

### చలివేంద్రాన్ని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే

**షాద్‌నగర్, ప్రభాతవార్త, ఏప్రిల్ 20:** షాద్‌నగర్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద బీఆర్ఎస్ నాయకుడు కొండె మల్లేష్ ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో తక్కువ ఖర్చుతో ఎక్కువ మానవత్వాన్ని చాటే సేవా మార్గం చలివేంద్రం ఏర్పాటు అని, అన్ని వర్గాల ప్రజలు తమకు తోచిన విధంగా సామాజిక సేవా కార్యక్రమాలు చేయాలని కోరారు. వేసవిలో పాదచారులకు, ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే వారికి, ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించడం గొప్ప విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వంకాయల నారాయణ రెడ్డి, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్, వైస్ చైర్మన్ నటరాజ్, సీనియర్ నాయకుడు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, మాజీ కౌన్సిలర్ కానుగు అనంతయ్య, నాయకులు చెట్ల జంగయ్య, రంగంపల్లి ఆంజనేయులు, మంగ శ్రీశైలం, పిట్టలమల్లేష్, జర్పులసుధాకర్, రాజు, నరేష్ పాల్గొన్నారు.

### భూ పోరాటంలో 100వ రోజుకు రిలే నిరాహార దీక్షలు



**శంకర్‌పల్లి, ఏప్రిల్20, ప్రభాతవార్త:** అక్రమంగా కబ్జా చేసిన తమ భూములు తిరిగి ఇప్పించాలని డిమాండ్ చేస్తూ కొండకల్ తండావాసులు చేస్తున్న రిలే నిరాహారదీక్షలుఆదివారంతో 100వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా దీక్షల్లో కూర్చున్న పలువురు గిరిజనులు మాట్లాడుతూ.. నిరుపేదలకు అండగా ఉండాల్సిన ప్రభుత్వం, అధికారులు కార్పొరేట్ శక్తులకు వత్తాసు పలుకుతూ తమ భూములను కట్టబెట్టారని, న్యాయం చేసే వరకు పోరాటం కొనసాగుతుందన్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రభుత్వం స్పందించి తమ భూములు తిరిగి ఇప్పించాలన్నారు. గత మూడు నెలలుగా ఎండ వాన చలిని లెక్కలు చేయకుండా దీక్షలు చేస్తుంటే ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమని, అధికారులు స్పందించి న్యాయం చేయాలని కోరారు.

### బాబు జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు

**మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు**

**షాద్‌నగర్, ప్రభాతవార్త, ఏప్రిల్20:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆశీస్సులతో సుదీర్ఘకాలం ప్రజాసేవలో తరించాలని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు అన్నారు. వినూత్న సంస్కరణలకు శ్రీకారం చుట్టడంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆద్యుడని అన్నారు. ఆయన జన్మదినం సందర్భంగా ఫరూఖ్‌నగర్ మండలం రామేశ్వరం గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో పెద్దఎత్తున అర్చన, అభిషేకం, పూజా కార్యక్రమాలు చేపట్టారు. ఆదివారం తెల్లవారు జామున 4 గంటల సమయంలో దేవాలయంలో చంద్రబాబు పేరిట ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు మాట్లాడుతూ చంద్రబాబు జీవితంలో దాదాపు 47 ఏళ్లుగా రాజకీయాల్లో కొనసాగుతున్నారని, సామాన్య రైతు కుటుంబంలో జన్మించిన ఆయన 28 ఏళ్లకే తొలిసారి ఎమ్మెల్యే అయ్యారన్నారు. సుదీర్ఘ రాజకీయ జీవితంలో చంద్రబాబు పాలనలో తన ప్రత్యేకత చాటుకున్నారని, రైతు బజార్లు, జన్మభూమి, ఈసేవ, ఇంటర్‌లో మూడు ప్రశ్నాపత్రాల విధానం, ఇంజనీరింగ్ కాలేజీల పెంపు, సెంటర్ ఫర్ గుడ్ గవర్నెర్స్, ఇలా ఎన్నో సేవలు చేశారని గుర్తు చేశారు. తుఫాన్లు, విపత్తుల వేళ సీఎం హోదాలో క్షేత్రస్థాయిలో మకాం వేసి పరిస్థితులు చక్కదిద్దిన తీరు ఆయన పాలనాదక్షతకు నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చల్లా వెంకటేశ్వర్ రెడ్డి, బూర్గుల కుమార్ గౌడ్, అనంతయ్య, భాస్కర్ గౌడ్, యాదగిరి, శంకరయ్య, మేడిగ శ్రీనివాస్, జనార్ధన్, శ్రీను, బక్కని జగన్, సత్యనారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### నరేంద్ర మోడీ అమిత్ షా దిష్టిబొమ్మ దగ్ధం

**తలకొండపల్లి ఏప్రిల్20, ప్రభాత వార్త,**

నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ అధినేత్రి సోనియా మరియు రాహుల్ గాంధీ ల పేర్లు అప్రజాస్వామికంగా చార్జిషీట్లో చేర్చారన్న నేపథ్యంలో ఈ రోజు యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో తలకొండపల్లి మండల కేంద్రంలో నరేంద్ర మోడీ అమిత్ షా దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజీమ్ యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి కాటిక నరేష్ ముదిరాజ్ తలకొండపల్లి పట్టణ అధ్యక్షులు రమేష్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు శివ మండల ఉపాధ్యక్షులు రమేష్ నాయక్ ప్రధాన కార్యదర్శి రాజేందర్ యువజన కాంగ్రెస్ నాయకులు శ్రీను సురేష్ పురుషోత్తం అంజి సురేష్. పాల్గొన్నారు.

### నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**షాబాద్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:** మండల పరిధిలోని చిన్న సోలిపేట, పెద్ద సోలిపేట, చందనవెల్లి గ్రామాల్లో సోమవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని ఏఈ కోటేశ్వరరావు ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా 11 కేవీ చందనవెల్లి పీడర్, 11 కేవీ సోలిపేట పీడర్లకు దగ్గరగా ఉన్న చెట్ల తొలగింపు కార్యక్రమంలో బాగంగా ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు. ఈ విషయాన్ని వినియోగదారులు గమనించి వ్యక్తి అధికారులకు సహకరించాలని కోరారు.

### పార్టీ పటిష్టతకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి



మోహన్‌రెడ్డిని పార్టీలోకి అహ్వానిస్తున్న చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

**చేవెళ్ల, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:** చేవెళ్లలో కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. ఆదివారం చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని మల్లారెడ్డిగూడ గ్రామ మాజీ సర్పంచ్ మల్గారి మోహన్‌రెడ్డితో పాటు తన అనుచరులు సమారు 50 మంది కాంగ్రెస్ పార్టీలో చేశారు. బిఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరిన మల్గారి మోహన్‌రెడ్డి, మాధవరెడ్డి, వెంకట్‌రెడ్డి, రాములు, వెంకట్‌స్వామి, మల్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, గోపాల్, అంజిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీకాంత్‌లతోపాటు మరికొంత మందికి చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య కాంగ్రెస్ కండువాను కప్పారు. ఈ సందర్భంగా చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ చేవెళ్ల మున్సిపల్ పరిధిలో పార్టీని మరింతబలోపేతంకోసంప్రతి కార్యకర్త సైనికునిలా పనిచేయా లన్నారు. రానున్న ఎన్నికల్లో మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మండల పార్టీ అధ్యక్షుడు వీరేందర్‌రెడ్డి, చేవెళ్ల మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, సీనియర్ నాయకులు మర్పల్లి క్రిష్టారెడ్డి పాల్గొన్నారు.

# నిత్యం విద్యుత్ కోతలతో ప్రజలకు తప్పని వెతలు

**ఇబ్బందులు పడుతున్న రైతులు**
**పట్టించుకోని ఉన్నతాధికారులు, పాలకులు**



**జిల్లేడుచౌదరిగూడ, ఏప్రిల్20, ప్రభాతవార్త:** ప్రభుత్వం రైతులు, ప్రజలకు నాణ్యమైన విద్యుత్‌ను అందించాలని ఆదేశాలు జారి చేస్తుంది. కాని కింది స్థాయిఅధికారులు పభుత్వ ఆదేశాలను బేతరాబ్‌చేస్తు విధులు నిర్వహిస్తున్నారు. వారి ఆడిందే ఆటగా పాడిందే పాటగా వ్యవహరిస్తున్నారు. నిరంతరం విద్యుత్ కోతలువిదిస్తు రైతలను, ప్రజలను ఎన్నోఇబ్బందులకుగురిచేస్తున్నారు. జిల్లెడుచౌదరిగూడమండలంలో తుమ్మలపల్లి, ఎదిరా, చౌదరిగూడ, వీరన్నపేట గ్రామాలలో విద్యుత్ సబ్‌స్టేషన్లు ఏర్పాటు చేసి ప్రభుత్వం రైతులకు, గృహ వినియోగ దారులకు విద్యుత్‌ను సరఫర చేస్తుంది. కాని ఇక్కడ పని చేసే అధికారులు సిబ్బంది తమ ఇష్టానుసారగం వ్యవహరిస్తు ప్రతి రోజు విద్యుత్ కోతలువిధిస్తున్నారు. ప్రతిరోజువదులనంఖ్యలోవిద్యుత్అంతరాయం ఏర్పడుతున్న సంబంధిత అధికారులుమాత్రం నిమ్మకు నిరెక్కనట్లు వ్యవహరిస్తున్నారు.

**ఇబ్బందులు పడుతున్న అన్నదాతలు**

ప్రస్తుతం ఎండలు ఎక్కువ కావడం వల్లన రైతుల వద్ద గల బోరు బావులలో నీటి మట్టం చాల వరకు తగ్గిపోయింది. అయితే ఉన్న నీటినితో తమ పంట పొలాలకు బోరుబావుల నుంచి మోటారు సహాయంతో నీటిని పాలబెడుతారు. ప్రతిరోజువిద్యుత్అంతరాయంఏర్పడడంవల్లనపంటలు మొత్తందెబ్బ తింటున్నాయని వాపోతున్నారు. విద్యుత్ సరఫర సరిగ్గా లేకపోవడం వల్లన పంటలకు నీటిని అందించలేకపోతున్నామనిఆవేదనవ్యక్తం చేస్తున్నారు. లక్షల రూపాలయలు పెట్టుబడిపెట్టి అప్పులపాలవుతున్నామనిఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాలకులువిద్యుత్ అంతరాయంతో రైతులు, ప్రజలు ఇబ్బందులు పడుతన్న సంబంధిత ఉన్నతాధికారులు కాని పాలకులు కాని ఏ మాత్రం పట్టించుకోవడం లేదని మండల వాసులు అంటున్నారు. రైతే రాజు,, రైతు దేశానికి వెన్నెమూక అని ప్రసంగాలు చేస్తారు కాని వారి సమస్యలను తీర్చే వారే కరువయ్యారని అంటున్నారు. ఇప్పటికైన సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి విద్యుత్ అంతరాయం లేకుండ నాణ్యమైన విద్యుత్‌ను సరఫర చేసే విదంగా చూడాలని కోరుతున్నారు.

# సామాజిక సేవలు అవసరం : ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



: మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**షాద్‌నగర్, ప్రభాతవార్త, ఏప్రిల్ 20:** షాద్‌నగర్ పట్టణంలోని 9వ వార్డులోని మల్లికార్జున కాలనీ పార్కులో కాంగ్రెస్ పార్టీ 9వ వార్డు ఇంచార్జి గోద మాధవులు యాదవ్ ప్రజలు కూర్చునేందుకు వీలుగా బెంచీలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరై మాధవులు యాదవ్‌ను అభినందించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు ప్రజల అవసరాలకోసంమాధవులుఎలాంటిసేవాకార్యక్రమం చేపట్టడం అభినందనీయమని అన్నారు. మున్ముందు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి వార్డు ప్రజలకు అందుబాటులోఉండాలని తెలిపారు. అదేవిధంగా వార్డు ప్రజలు కూడా మాధవులుకుఅన్నివిధాలసహకారం అందించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే శంకర్‌కాలనీ వాసులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. కాలనీవాసులు తెలిపిన పలు సమస్యలను పరిష్కరించి వార్డు అభివృద్ధికి సహకరిస్తానని తెలిపారు. కాలనీకి చెందిన పలువురు వయో వృద్ధులను ఎమ్మెల్యే శంకర్ శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహ్మద్ అలీఖాన్ బాబర్, బీసీ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిమానపాటి ప్రదీప్ కుమార్, మంగులాల్ నాయక్, కృష్ణారెడ్డి, దంగు శ్రీనివాస్ యాదవ్, కెకె కృష్ణ, కుప్పునూరు ప్రవీణ్, జయప్రకాష్, మాణిక్యం, ఆకుల వీరేశం, గంగనమోని సత్తయ్య, వెంకటేష్ యాదవ్, శ్రావణ్, శ్రీకాంత్, షాబాద్ మల్లేష్, పాండు, చౌదూరు మాధవరెడ్డి, విజేందర్ రెడ్డి, గుర్రంపల్లి మల్లేష్, ఆగిరి శ్రీనివాస్, పురుషోత్తం, విఠ్యాల జగనన, లాలాపేట మధుసూదన్ రెడ్డి, ఎల్లంపల్లి రాజు, ఫొటో స్టూడియో వెంకటేష్, ప్రతాప్ రెడ్డి, రమేష్, టైలర్ రాము, బోయ ఆంజనేయులు, గణేష్ పాల్గొన్నారు.

# మెథోడిస్ట్ సంఘాల్లో ఘనంగా ఈస్టర్ వేడుకలు

పెద్ద ఎత్తున పాల్గొన్న క్రైస్తవులు,

**మొయినాబాద్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త** : పునరుత్థానుడు యేసుక్రీస్తు మానవాళికోసంసిలువలో మరణించి లేచెను, మొయినాబాద్ మున్సిపాలీటిలోని ఎన్కేపల్లి, సురంగల్‌లో ఘణంగా ఈస్టర్ వేడుకలను నిర్వహించారు, సూర్యోదయం ఆరాధన లో పెద్ద ఎత్తున క్రైస్తవులు పాల్గొన్నారు, ఎన్కేపల్లి మెథోడిస్ట్ పాస్టర్ విమల్ డేవిడ్, ఈస్టర్ సందర్భంగా క్రీస్తును గూర్చిన ఉపదేశం చేశారు, ఆయన పునరుత్థానుడాయనే, మానవాళి కోరకు, ఆయన ఎంతో ప్రేమను పంచి, వారి కోసం సిలువలో మరణించాడని, ఆయనే తిరిగి మూడవ దినమున లేచి, నేనే మార్గము, నేనే సత్యము, నేనే జీవము అని ప్రజలకు బోధించి, నా ద్వార తప్పా తండ్రి యొద్దకు ఏవరు రాలేరని, నా నామమందు నమ్మి బాప్తీసము పోందిన వారికి పరలోకములో చోటు ఉంటుందని యేసుక్రీస్తు చెప్పిన మాటలను గుర్తుచేశారు, ఈస్టర్ పర్వదినాన్ని మాత్రమే కాదని ప్రతి దినము క్రీస్తును ఎరిగినవారు, ప్రతి ఘడియా, ప్రతి క్షణం పర్వదినంలా జరపుకోవాలన్నారు.

ఎందుకంటే ఆయన లోకమును ఎంతో ప్రేమించాడని, యేసుక్రీస్తు అంత ప్రేమ ఈ మానవాళి పై ఎవరు చూపించలేదన్నారు, ఈ కార్యాక్రమంలో సంఘ సభ్యులు చిట్టిబాబు, ప్రకాష్, సిఎచ్ జయరాజు, సిఎచ్ రవిందర్, జయకర్, ఎం. సంజీవ, చేవెళ్ళ జయరత్నం, ప్రభుచరణ్, ప్రవీణ్, సిఎచ్, అనీల్, దప్పు రాజు, కుమార్, విజేందర్ ఎం, వవిజెందర్, యం. రాజేష్, రాజేందర్, బాబు, సురేష్, లడ్డు, ప్రవీణ్, సాంసన్, రాము, పద్మారావు, రాములు, జాన్ తధితరులు పాల్గొన్నారు.

మొయినాబాద్ మున్సిపాలీటిలోని సురంగల్ అబ్రహామ్ వల్లబదాస్ మెమోరియల్ మెథోడిస్ట్ సంఘం సిలువగుట్ట పై ఈస్టర్ ఆరాధనను ఘణంగా నిర్వహించారు, ఈ సందర్భంగా పాస్టర్ డ్యాని దర్మరాజ్ బైబిల్ వాక్యం ప్రసంగించారు, మనుషుల పాపములను బట్టి, దేవుడికి దూరమైన మనషులను దేవుని వద్దకు నడిపించుటకు, యేసుక్రీస్తు ఈ లోకంలో మానవ జన్మనెత్తి, మన పాపముల కోరకు ఆయన సిలువలో మరణించాడని, యేసుక్రీస్తు తిరిగి పునరుత్థానుడు సమాధిని గెలిచి మానవాళికి రక్షణను దయచేసారన్నారు.



మున్సిపాలీటిలోని యేన్కెపల్లి గ్రామ మెథోడిస్ట్ సంఘం ఘనంగా ఈస్టర్ వేడుకలను నిర్వహించారు.

ఆయన చూపిన ప్రేమ, మార్గం, మన తోటి వారిపై చూపించాలని, ఉన్నదాంట్లో లేనివారికి సహాయం చేయాలని, ఇతరుల సోమ్మును ఆశించకుండా, దోంగిలించ కుండా ఉండాలని, నిన్నువలే ని పోరుగువారిని ప్రేమించాలని యేసుక్రీస్తు మాటలను గుర్తుచేశారు, ఈ కార్యాక్రమంలో కర్రోళ్ళ విజేయ్ కుమార్, ఎర్రోళ్ళ సన్ని, అనీల్, శ్రీధర్, రాజు, రిషికుమార్, కార్తిక్, సురంగల్ సంఘస్తులు, భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు ఆచరించారు.

# స్వేచ్ఛ, సమానత్వం కోసం అంబేద్కర్ కృషి

### బిజెపి అధ్యక్షులు మహిపాల్‌రెడ్డి

**ఘట్‌కేసర్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:**

దేశంలో ప్రజలకు స్వేచ్ఛ, సమానత్వం సోరరభావం పెంపొందించడానికి అంబేద్కర్ ఎంతగానో కృషి చేశారని బిజెపి మున్సిపల్ అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ పట్టణంలో ఆదివారం ప్రబుద్ధభారత్ ఇంటర్నేషనల్ సంస్థ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజలలోకి తీసుకువెళ్లడానికి 210వ వారం నిత్యపూలమాల కార్యక్రమం నిర్వహించారు. పీబీఐ మేడ్చల్ జిల్లా సమన్వయకర్త ఎం.అరుణ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బిజెపి అధ్యక్షులు మహిపాల్‌రెడ్డితో పాటు పలువురు బిజెపి నాయకులు విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ దేశంలో సబండ వర్గాలకు న్యాయం చేసిన ఏకైక వ్యక్తి అంబేద్కర్ అని పేర్కొన్నారు. అంబేద్కర్ ఇక వర్గం కోసం ఆలోచించలేదని అన్ని వర్గాల అభ్యున్నతికి పాటుపడ్డారని కొనియాడారు. అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం ప్రపంచలోనే అత్యంత ధృడమైనదని ప్రజలకు ఓటుహక్కు. రిజర్వేషన్లు వచ్చాయని పేర్కొన్నారు. అనంతరం మహాత్మా బసవేశ్వర 891 వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాళ వేసి నివాళులు అర్పించారు. అరుణ్‌కుమార్ బసవేశ్వర జీవిత చరిత్రను తెలియజేశారు. ఈసందర్భంగా రాజ్యాంగపీఠికపై అందరూ ప్రమాణం చేశారు. ఈకార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మేకల దాసు, నాయకులు బండారు రాందాసు, పల్లె మధుసూధన్‌గౌడ్, కె.సత్యం, అంజనేయులుగౌడ్, పడిగెం వీరేశం, కొమ్మిడి విక్రాంత్‌రెడ్డి, సాయి నారాయణ, చెల్లకశ్రీధర్, డి.అభిమన్య, నర్సింగ్‌రావు, ఎం.అంజయ్య, ఎల్.రమేశ్‌యాదవ్, అనిల్‌గౌడ్, మహంకాళీ, హర్షవర్దన్, గంగారాం, అంజయ్య, బాలనగర్ గణేశ్‌గౌడ్, కృష్ణంరాజు, విష్ణు పాల్గొన్నారు.



ఘట్‌కేసర్‌లో రాజ్యాంగపీఠికపై ప్రమాణం చేస్తున్న మహిపాల్‌రెడ్డి

# ఘనంగా పోచమ్మ ఎల్లమ్మల విగ్రహప్రతిష్టాపన

**ఘట్‌కేసర్ రూరల్, ఏప్రిల్ 20, ప్రభాత వార్త:**

పోచారంలోని పోచమ్మ, రేణుక ఎల్లమ్మ ఆలయ విగ్రహ ప్రతిష్టాపన పూజలకు ముఖ్య అతిథిగా మాజీ మంత్రి టి. హరీష్‌రావు, స్థానిక ఎమ్మెల్యే మల్లారెడ్డి పాల్గొని పూజలు చేశారు. పోచారం గ్రామంలో గ్రామ దేవతలైన పోచమ్మ, రేణుక ఎల్లమ్మ దేవాలయాలను నూతనంగా నిర్మించి విగ్రహ ప్రతిష్టాపన పూజలుఆదివారంజరిగాయి. స్థానికబీఆర్ఎస్ నాయకులు బద్దం జగన్ మమతరెడ్డి ఆధ్వర్యంలో నిర్మించిన ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మాజీ మంత్రితో పాటు స్థానిక ఎమ్మెల్యేమల్లారెడ్డి పాల్గొని అమ్మవారి విగ్రహప్రతిష్టాపన పూజల్లో పాల్గొన్నారు. మాజీ మంత్రి రాక సందర్భంగా ఆలయ పూజరులు శాలువా కప్పి సత్కరించారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సిహెచ్. భద్రారెడ్డి, ఫీర్జాదిగూడ కార్పోరేషన్ మాజీ మేయర్ జక్కా వెంకట్‌రెడ్డి, మంద సంజీవరెడ్డి, పోచారం మున్సిపల్ మాజీ చైర్మన్ బి. కొండల్ రెడ్డి, వైస్ చైర్మన్ రెడ్యానాయక్, బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షులు మందాడి సురేందర్ రెడ్డి, బండారి శ్రీనివాస్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డి, నల్లవెల్లి శేఖర్, ఎస్. కొండల్ రెడ్డి, అబ్బవతి నర్సింహ, బొడ్డు నాగార్జున, బొక్కా



పోచమ్మ, రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్టాపన పూజలకు హాజరైన మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరిష్‌రావు, ఎమ్మెల్యే మల్లారెడ్డి

### ప్రవీణ్‌కుమార్‌కు సేవా రత్న, ప్రతిభారత్న అవార్డు



అవార్డును అందుకుంటున్న ప్రవీణ్‌కుమార్

**జిల్లేడుచౌదరిగూడ, ఏప్రిల్20, ప్రభాతవార్త:** జిల్లెడుచౌదరిగూడ మండలంలోని ఇంద్రానగర్ గురుకుల పాఠశాల పీఈటి, హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొడక్షన్ వికారాబాద్ జిల్లా మోటివేషనల్ స్పీకర్ ప్రవీణ్‌కుమార్‌కు సేవారత్నప్రతిభారత్న అవార్డు వచ్చినట్లు తెలిపారు. ఆదివారం హైదరాబాద్ రవీంద్రభారతిలో ఉమెన్ రైట్స్ పబ్లిక్ ప్రొడక్షన్ సర్వీస్ సేవారత్న ప్రతిభారత్న చీఫ్‌గెస్టు ఉప్పల శ్రీనివాస్‌గుప్తా చేతుల మీదుగ అవార్డు తీసుకున్నట్లు ఆయన పెర్కొన్నారు. తమ సేవలను గుర్తించి అవార్డుకు ఎంపికచేసినందుకునేషనల్ సౌండేషన్ ప్రెసిడెంట్ కొంపల్లి సత్యనారాయణ, జనగాం వెంకట్‌రెడ్డిలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

### చలివేంద్రం ప్రారంభం

**నందిగామ, ఏప్రిల్ 20 , ప్రభాతవార :** దైవం మానవ రూపంలో అన్నట్లుగా సమాజ సేవలో కల్వకోలు బ్రదర్స్ వికసించారు. ప్రచండ భవాని తాపానికి జనం అతలాకుతలమవుతున్న నేపథ్యంలోరంగాపూర్ గ్రామానికి చెందిన కీర్తిశేషులు కల్వకోలు సాయిలు గౌడ్ సత్యమ్మ తల్లిదండ్రుల వారి కుమారులు కల్వకోలు బ్రదర్స్ రంగాపూర్ బస్టాండ్ చౌరస్తా వద్ద ఆదివారం మధ్యాహ్నం చలివేంద్రం ఏర్పాటు చేశారు. సేవేమార్గంగా ఎంచుకొని చలివేంద్రంద్వారా ఎంతోమందిబాటసారులకుదాహార్తి తీరుస్తున్న దయామయులు పలువురికి ఆదర్శంగా నిలిచారు. వేడుకల్లో కల్వకోలు సత్తయ్య అండ్‌సన్స్, నరసింహులు గౌడ్ అండ్ సన్స్,, శేఖర్‌గౌడ్ అండ్‌సన్స్ రంగాపూర్ సర్పంచ్ రమేష్ గౌడ్, ఆకుల జ్ఞానేశ్వర్, నవపేట్ రవీందర్ గౌడ్ మాజీ సర్పంచ్ రాజు నాయక్, రూప్ సింగ్, పాత్లావత్ శ్రీనునాయక్, తోటమహేందర్, ఆవుల ఆంజనేయులు, కల్వకోలు సురేష్, రాజు ఉన్నారు

### కొందుర్గులో ఘనంగా మల్లన్న బోనాలు

**కొందుర్గు, ప్రభాతవార్త, ఏప్రిల్ 20 :** మండల కేంద్రం శివారులో గల మల్లన్న స్వామి బోనాల పండగను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. భక్తులు ఘనంగా బోనాలు సమర్పించి కళ్యాణం జరిపించార. ఆదివారం స్థానిక గాడిబావి హనుమాన్ దేవాలయం నుండి ముస్తాబు చేసిన బోనాలను మహిళలు తలపై ఎత్తుకొని ర్యాలీగా మల్లన్న దేవాలయం వరకు ఊరేగింపు నిర్వహించారు. ఊరేగింపు ముందు పోతురాజుల విన్యాసాలు గ్రామస్థులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. బోనాలు సమర్పించిన అనంతరం దేవాలయ ప్రాంగణంలో మల్లన్నస్వామి కళ్యాణాన్ని నిర్వహించారు. షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ తనయుడు మురళీకృష్ణ యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్, కురుమ సంఘం నాయకులు పెద్ద లచ్చయ్య, టి.బుచ్చయ్య, ప్రేమ్‌కుమార్, శేఖర్, కటికం రమేష్, దయ్యాల యాదయ్య, డి.శ్రీశైలం, గ్రామ మహిళలు, యువకులు పాల్గొన్నారు.

### ఘనంగా ఈస్టర్ వేడుకలు

**కొందుర్గు, ప్రభాతవార్త, ఏప్రిల్ 20 :** ఏసుప్రభు పునర్జనమ్మ దినోత్సవం సందర్భంగా ఈస్టర్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో ఆదివారం ఉదయం క్రైస్తవులు చర్చిలో ఈస్టర్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం గ్రామ శివారులో గల క్రీస్తు శిలువ వద్దకు వెళ్లి ప్రార్థనలు చేశారు. అక్కడి నుండి ర్యాలీగా క్రీస్తు పాటలు పాడుతూ మండల కేంద్రంలోని మెయిన్ బజారు ద్వారా బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో మాజీ సర్పంచ్ బండమీద పెంటయ్య, టి.రామచంద్రయ్య, తొండపల్లిదర్శన్, పూర్రరాజు, బిక్షపతి, సర్వ జంగయ్య, రామగల శ్యామ్, రాజ భూషణం, రత్నాకర్, సుందరయ్య, వీరాపురం నరసింహ్మ, నిరంజన్, బండమీదిప్రవీణ్, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

### కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**కొడంగల్, ఏప్రిల్ 20ప్రభాతవార్త:**

ప్రభుత్వ మద్దతు ధరతో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పోరేషన్ చైర్మేన్ గురునాథ్‌రెడ్డి, జిల్లా గ్రంధాలయ చైర్మెన్ రాజేష్‌రెడ్డి, కాంగ్రేస్ మండల పార్టీఅధ్యక్షులునందారం ప్రశాంత్, పీసీసీ సభ్యులు ఎండీ. యూసుఫ్, పీఎసీఎస్ అధ్యక్షులు కట్కం శివకుమార్‌గుప్త అన్నారు. ఆదివారం కొడంగల్ పట్టణంలో పీఏసీఎస్ అద్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్నివారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరుగాలం కష్టది పండించిన ధాన్యాన్ని మధ్య దళారులను ఆశ్రయించి రైతులు మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాల్లోనే వడ్లను అమ్ముకోవాలని సూచించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయిస్తే రైతుల ఖాతాల్లో నేరుగా డబ్బులు జమ చేయడం జరుగుతుందన్నారు. అనంతరం మండల పరిధిలోని పెద్దనందిగామ గ్రామంలోఏర్పాటుచేసినధాన్యంకొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంబించారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ కౌన్సిలర్ శంకర్‌నాయక్, మాజీ సర్పంచ్ సంజీవ్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సత్యనా రాయణరెడ్డి, కాంగ్రేస్‌వర్కింగ్ ప్రసిడెంట్ దాము, చిదిరి వినోద్‌కుమార్ పాల్గొన్నారు

### ఎమ్మెల్యే హరీష్‌రావుకు బిఆర్ఎస్ నేతలఘనస్వాగతం



ఎమ్మెల్యే హరీష్‌రావుకు స్వాగతం పలుకుతున్న ధర్మారెడ్డి

**ఘట్‌కేసర్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:**

ఘట్‌కేసర్‌లోని ఓఆర్ఆర్ టోల్‌ప్లాజా వద్ద మాజీ మంత్రి-సిద్దిపేట్ శాసనసభ్యులు తన్నీరు హరీష్‌రావుకు బీఆర్ఎస్‌పార్టీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. దేవాలయ ప్రతిష్టకు విచ్చేసిన హరీష్‌రావుకు టోల్‌ప్లాజా వద్ద మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డితో పాటు ఘట్‌కేసర్ మున్సిపల్ అధ్యక్షులు బండారి శ్రీనివాస్‌గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్‌రెడ్డి, సహకార సంఘం డైరక్టర్ చందుపట్ల ధర్మారెడ్డి, మాజీ ఎంపిటిసి మంకం రవి తదితరులు ఎమ్మెల్యే హరీష్‌రావుకు గులాబి శాలువా కప్పి స్వాగతం పలికారు.

### ఘనంగా చంద్రబాబునాయుడి జన్మదిన వేడుకలు

**కొడంగల్ రూరల్, ఏప్రిల్ 20 (ప్రభాతవార్త):**

టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు 75వ జన్మదిన వేడుకలను ఆదివారం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు. కేక్ కట్ చేసి చంద్రబాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు తలారి శేఖర్, డీకే.రాములు, సామల వెంకటప్రసాద్‌లు మాట్లాడుతూ నాలుగు దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ అనుభవం, అభివృద్ధిపై అపార అవగాహన కలిగిన నాయకుడు చంద్రబాబు అని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రంలో హైటెక్ సిటీ, సైబరాబాద్ నగరం ఆయన ఘనతే అన్నారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి అంజిలయ్య, ఆవుల అమృతరెడ్డి, బస్వరాజ్, మల్లేశ్, సంపల్లి వెంకటయ్య, మద్దూర్ రవి, నిడ్జింత సాయప్ప తదితరులు పాల్గొన్నారు.